సాక్షి 24|7

సూర్యాపేట

గురువారం 24-8-2017

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్



అక్టోబర్ 2నాటికి 20వేల మరుగుదొడ్లు

- 16లో

జిల్లాలో అక్టోబర్2వ తేదీనాటికి 20వేల మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ సురేంద్రమోహన్ వెల్లడించారు. స్వచ్ఛభారత్ మిషన్‌పై బుధవారం కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సూర్యాపేట సాధనలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. - సూర్యాపేట

కేసీఆర్ పాలనను కొట్టివేయాలి



అభివాదం చేస్తున్న తమ్మినేని, గద్దర్ తదితరులు


ప్రభుత్వం అసమగ్రంగా జారీ చేస్తున్న వివిధ రకాల నోటిఫికేషన్లను కోర్టులు కొట్టి వేస్తున్న తరహాలోనే అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యమై కేసీఆర్ పాలనను కొట్టివేయాలి.

- టీ-మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు తమ్మినేని, గద్దర్

- నల్లగొండ రూరల్ - వివరాలు 10లో

ఇంకెప్పుడు..?

పంటల సాగులో రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల భూమి నిస్సారమవుతుంది. అలాకాకుండా ముందస్తుగా భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో ఏడాదిన్నర క్రితం ఏర్పాటు చేయతలపెట్టిన భూసార పరీక్ష కేంద్రం అడుగు పడడంలేదు. దీంతో రైతులకు మట్టి నమూనాల పరీక్షల నిర్వహణకు ఇబ్బందులు తప్పడం లేదు.



జిల్లాలో భూసార పరీక్ష కేంద్రం లేక తిప్పలు


- 'పేట'లో ఏర్పాటు చేయాలని ఏడాదిన్నర క్రితమే నిర్ణయం
- భవనం కేటాయించామంటున్న మార్కెటింగ్‌శాఖ
- మార్పులుచేసి ఇవ్వాలంటున్న వ్యవసాయశాఖ
- పరీక్షల నిర్వహణకు తప్పని ఇబ్బందులు
- రైతులకు తప్పని నిరీక్షణ

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో భూసార పరీక్ష కేంద్రం కోసం కేటాయించిన గదులు



సూర్యాపేట వ్యవసాయం :

భూసార పరిరక్షణతో పాటు రైతులకు సాగు ఖర్చులు తగ్గించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. మట్టినమూనాలు సేకరించి వాటికి పరీక్షలు నిర్వహించి కర్షకులు అధికంగా ఎరువులు వినియోగించకుండా చూడాలన్నది ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లాలో భూసార పరీక్ష కేంద్రం ఉండేలా చర్యలు తీసుకుంటోంది. అయితే కొత్తగా ఏర్పడిన సూర్యాపేట జిల్లాలో భూసార పరీక్ష కేంద్రం లేదు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్రానికి అవసరమైన భవనాన్ని వ్యవసాయ మార్కెట్ అధికారులు కేటాయించారు. కానీ ఆ భవనంలో పరీక్షలు నిర్వహించేందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసి ఇవ్వాలని వ్యవసాయ అధికారులు కోరారు. మాడిఫై కోసం రూ.5లక్షల వరకు ఖర్చు అవుతుందని మార్కెట్ అధికారులు అంచనాలు రూపొందించి - మిగతా 2లో ▶



- నాలుగు జతల క్లాత్‌కు గాను రెండు జతలకే రాక
- గతేడాది బట్టను ఈ ఏడాది కింద పంపిణీ
- పాత దుస్తులతోనే సరిపెట్టుకుంటున్న విద్యార్థులు
- సూర్యాపేట జిల్లా విద్యార్థులకు చేరని వస్త్రం
- ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి బట్టల స్టిచ్చింగ్
- ట్రంక్ పెట్టెల కొనుగోళ్లకు పదేళ్లు పూర్తి
- రెండేళ్లనుంచి ఇన్‌చార్జ్ పాలనలోనే నలిగిపోతున్న ఎస్సీ సంక్షేమ శాఖ



అంగీ..లాగూ.. కరువే

ఎస్సీ హాస్టళ్ల విద్యార్థులకు అందని దుస్తులు

నల్లగొండ :

ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు వేసుకునే అంగికి, తొడుక్కునే లాగుకు కూడా నోచుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ హాస్టళ్ల పనితీరు ఒకరంగా ఉంటే ఉమ్మడి జిల్లాలో మాత్రం పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. ఏడాదినుంచి విద్యార్థులు పాత అంగీ, లాగులతోనే సరిపెట్టుకుంటున్నారు తప్ప, కొత్త దుస్తుల ముఖమే ఎరుగలేదు. బీసీ, ఎస్టీ విద్యార్థులకు నాలుగు జతల దుస్తులు ఇవ్వగా...ఎస్సీ విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క జత కూడా అందలేదు. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పటినుంచే ఎస్సీ సంక్షేమ శాఖకు శాశ్వత అధికారి లేకపోవడం విద్యార్థుల పాలిట శాపమై కూర్చుంది. దీంతో శాఖాపరంగా జరగాల్సిన వ్య వహారాలన్నీ వివాదాస్పదంగా మారడంతో ఇన్‌చార్జ్‌లుగా వచ్చిన అధికారులు సైతం తమకేమీ పట్టనట్టు ఇలా వచ్చి అలా వెళ్లిపోతున్నారు. దీంతో వసతిగృహాలపై పర్యవేక్షణ కొరవడడం తోపాటు, విద్యార్థులకు సకాలంలో - మిగతా 2లో ▶

మినీ FOCUS



- వివరాలు 11లో

- మీటర్ రీడింగ్ నమోదుకు కొత్త పద్ధతి
- ఇక అవకతవకలకు చెక్
- పాత మీటర్ల స్థానంలో ఆధునికమైనవి ఏర్పాటు
- ఇప్పటికే 98శాతం పూర్తి
- ప్రతి ఇంటి కనెక్షన్‌తో ఆధార్ అనుసంధానం

ఐఆర్ విధానం

అర్వపల్లిలో ఐఆర్ విధానంలో మీటర్ రీడింగ్ నమోదు చేస్తున్న సిబ్బంది



అర్వపల్లి (తుంగతుర్తి) : కరెంట్ మీటర్ రీడింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయా.. గృహ వినియోగదారులకు వాడినదాని కంటే కూడా కరెంట్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయా.. ఇలాంటి వాటికి త్వరలో చెక్ పడనుంది. ఇక నుంచి వినియోగించిన యూనిట్లకు మాత్రమే బిల్లు రానుంది. ఇన్నాళ్లూ సిబ్బంది.. మీటర్‌లో రీడింగ్ చూసి వివరాలు నమోదు చేసేవారు. అంకెలు సరిగా కనిపించక తప్పుగా - మిగతా 2లో ▶

ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట):

పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌ను వెంటనే విడుదల చేయాలని టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జఠంగి సురేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నెమ్మికల్లు రహదారిపై తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేయడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీంతో మధ్యలోనే చదువుమానుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు ఆకారపు నిరంజన్, పేరుమళ్ల శ్రీకాంత్, గంపల కిరణ్, ఆడెపు మహేష్, దాసరి మహేందర్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నెమ్మికల్లు రహదారిపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

అంగీ..లాగూ.. కరువే

▶ మొదటి పేజీ తరువాయి

చేరాల్సిన దుస్తులు కూడా అందకుండా పోయాయి. ఉమ్మడి జిల్లాలో ఎస్సీ వసతి గృహాలు 104 ఉన్నాయి. దీంట్లో సుమారు 8,500 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి నాలుగు జతల చొప్పున ఉచితంగా దుస్తులు పంపిణీ చేయాలి. ప్రభుత్వం ఆప్కోనుంచి వస్త్రాన్ని కొనుగోలు చేసి జిల్లాలకు పంపిస్తుంది. 2016–17కుగాను బీసీ, ఎస్టీ విద్యార్థులకు నాలుగు జతలకు సంబంధించిన క్లాత్ వచ్చింది కానీ, ఎస్సీ విద్యార్థుల విషయంలోనే తీరని నష్టం జరిగింది. జిల్లా అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో ఆ ఏడాది జిల్లాకు రావాల్సిన క్లాత్ కాస్త ఆలస్యమైంది. ఉమ్మడి జిల్లా విద్యార్థులకు ఎంత క్లాస్ అవసరమవుతుందో అంచనా వేసి డైరెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. కానీ జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఎస్సీ సంక్షేమశాఖ అధికారి నియామకంలో గందరగోళం ఏర్పడింది. అప్పుడు ఇన్‌చార్జ్‌గా ఉన్న అధికారి పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నంలోనే పుణ్యకాలం కాస్తా ముగిసింది. దీంతో గతేడాది ఆగస్టు, సెప్టెంబర్‌లో రావాల్సిన క్లాత్.. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో వచ్చింది. అది కూడా రెండు జతలకు సరిపడా మాత్రమే పంపారు. అప్పటికే పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు హాస్టళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది పదో తరగతి విద్యార్థులు గతేడాది బట్టలు తీసుకోకుండానే ఇంటిబాట పట్టారు.

అప్పటి క్లాత్ ఇప్పుడు...

2016–17కు గాను పంపిణీ చేసిన క్లాత్‌ను ఈ విద్యాసంవత్సరానికి అని చెప్పి నెల రోజుల క్రితం అన్ని హాస్టళ్లకు పంపించారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లోని అధికారులు తమకు కేటాయించిన క్లాత్‌ను తీసుకెళ్లారు. కానీ సూర్యాపేట జిల్లా క్లాత్ మాత్రం నల్లగొండలోనే ఉండిపోయింది. అక్కడి నుంచి సంబంధిత అధికారులు ఎవరూ రాకపోవడంతో నల్లగొండ గోదాములోనే పక్కన పడేశారు. నల్లగొండ జిల్లాలో హాస్టళ్లకు చేరిన క్లాత్‌ను కుట్టిచ్చేందుకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించామని వార్డెన్లు చెబున్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క జత కూడా విద్యార్థులకు చేరలేదు. తెలంగాణ బోనాలు ముగిసి, వినాయక చవితి దగ్గర పడుతున్నా విద్యార్థులకు కొత్త వస్త్రాలు చేరలేదు. శాఖాపరంగా గత అనుభవాల దృష్ట్యా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన క్లాత్ తిరిగి హాస్టళ్లకు ఎప్పుడు చేరుతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. గతంలో దుస్తుల క్లాత్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అదీగాక ఇప్పుడున్న అధికారి ఇన్‌చార్జి అవడంతో ఎస్సీ, ఎస్టీ రెండు శాఖలను సమన్వయ పర్చడంలో పరిపాలన పరంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు.

జాడలేని ట్రంక్‌పెట్టెలు..

పదేళ్లనుంచి హాస్టల్ విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు ఇవ్వడం లేదు. అప్పట్లో ట్రంక్‌పెట్టెల కొనుగోళ్ల వ్యవహారం పెద్ద వివాదానికి దారితీసింది. దీంతో వాటి గురించి పట్టించుకునే అధికారే లేకుండా పోయారు. సంక్షేమ హాస్టళ్లు, కాలేజీ హాస్టళ్లకు వివిధ రకాల ఫర్నిచర్ కొనుగోలు చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ తీర్మానించింది. చర్లపల్లి సెంట్రల్ జైల్‌లో ఖైదీలు తయారు చేస్తున్న వస్తువులను కొనుగోలు చేసి హాస్టళ్లకు సరఫరా చేసేందుకు ధరలు కూడా ఖరారు చేశారు. సుమారు రూ.57 లక్షల విలువ చేసే ఫర్నిచర్ తెప్పించాలని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదు. దీంట్లో కొత్త ట్రంక్ పెట్టెలు 4,035 ఉన్నాయి. కేవలం నల్లగొండ జిల్లా వరకే మాత్రమే ఈ ఒప్పందం జరిగింది. నిధులు సర్దుబాటు కాకపోవడం వల్ల ఫర్నిచర్ కొనుగోలు ఆలస్యమైందని అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లా కేంద్రానికి చేరిన క్లాత్ వివరాలు (రెండేసి జతల చొప్పున) మీటర్లలో...

రకం	జిల్లాకు వచ్చినక్లాత్	నల్లగొండ, యాదాద్రి జిల్లాలకు పంపిణీ	ఇంకా మిగిలిన క్లాత్
ఓణి	15,400	4,930	10,410
కమీజ్	20,643	5,953	14,690
పైజామా	12,986	4,710	8,276
జేబుక్లాత్	4,670	1,456	3,214
పాయింట్–నెక్కర్	11,656	4,518	7,138
ఫ్రాక్–లంగా	2,386	1,812	574
షర్టింగ్ (చొక్కా)	65,945	17,350	48,595

రెండు జతలకు క్లాత్ పంపిణీ చేశాం

ఎస్సీ విద్యార్థులకు రెండు జతలకు సరిపడా క్లాత్ హాస్టళ్లకు పంపించాం. అది కూడా గతేడాదికి సంబంధించింది. ఈ ఏడాది ఇంకా రాలేదు. ఆప్కో నుంచి తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ట్రంక్‌పెట్టెలు, ఫర్నిచర్ వారం, పది రోజుల్లో హాస్టళ్లకు పంపిణీ చేస్తాం. చర్లపల్లి సెంట్రల్ జైలునుంచి కొనుగోలు చేస్తున్నాం.

– నరోత్తమ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ అధికారి

మూసీ ఎడమకాల్వకు నీటి విడుదల

సూర్యాపేటరూరల్ : రాష్ట్రవిద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి ఆదేశాల మేరకు బుధవారం మూసీ ఎడమకాల్వకు మూసీ డీఈ నబీకాంత్ నీటిని విడుదల చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు, పిల్లలమర్రి చెరువులను నింపేందుకుగాను నీటిని విడుదల చేశామని అధికారులు తెలిపారు. సద్దుల చెరువు నిండగానే మూసీ ఎడమకాల్వకు నీటి విడుదలను నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మూసీ ఏఈలు, రమేష్, మమత, జేఈ స్వప్న, మూసీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

- గోశాలకు తరలింపు
- ఐదు వాహనాలు సీజ్

సూర్యాపేటక్రైం : హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పశువులను బుధవారం రాత్రి సూర్యాపేట పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి హైదరాబాద్‌కు కబేళాలకు ఐదు వాహనాల్లో 115 ఆవులు, ఎద్దులు, గేదెలను తరలిస్తున్నారు. పట్టణ పోలీసులు హైటెక్ బస్టాండ్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపడుతుండగా విషయం బయటపడింది. వాహనాల్లో తరలిస్తున్న 115 పశువులను దురాజ్‌పల్లి ఆలేటిఆటం వరల్డ్‌లోని గోశాలకు తరలించి ఐదు వాహనాలను సీజ్ చేశారు. వాహనాల డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాసిత్ తెలిపారు.

గుట్కాల పట్టివేత

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణ పరిధిలోని ఓ పాన్‌షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 1,389 గుట్కా ప్యాకెట్లను బుధవారం కోదాడ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ పట్టణ ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. కోదాడ పట్టణంలోని తఖ్‌దీర్ టీస్టాల్ వద్ద ఓ పాన్‌షాప్‌లో నిషేధిత గుట్కా ప్యాకెట్లను అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కోదాడ పట్టణ పోలీసులు బుధవారం దాడి చేసి 1389 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో గుట్కాలను విక్రయిస్తున్న కె.సైదయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంకెప్పుడు..?

▶ మొదటి పేజీ తరువాయి

ఏడాదిన్న క్రితమే మార్కెటింగ్‌శాఖకు పంపించారు. కానీ ఇంతవరకు అతీగతీ లేదు.

టార్గెట్ పూర్తయ్యేనా?

జిల్లాలో 2017–18లో 22,121 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంకాగా ఇప్పటి వరకు 19,248 మట్టి నమూనాలు సేకరించారు. వాటిని నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి భూసార పరీక్ష కేంద్రాలకు పంపిస్తున్నారు. దీంతో రిపోర్టులు రావడానికి చాలా సమయం పడుతోందని అదే జిల్లా కేంద్రంలో ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది కేంద్రప్రభుత్వం కూడా రాష్ట్రంలో 4.87లక్షల మట్టినమూనాలు పరీక్షించి 28లక్షల మంది రైతులకు కార్డులు అందజేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో జిల్లాకు కూడా టార్గెట్‌లు విధించే అవకాశం ఉంది. ఇలాంటి తరుణంలో జిల్లా కేంద్రంలో భూసార పరీక్ష కేంద్రం ఉంటేనే లక్ష్య్య నెరవేరే అవకాశం ఉంది.

మినీ కిట్లు ఇచ్చినా..

సులభంగా భూసార పరీక్షలు నిర్వహించేందుకు భోపాల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం వారు రూపొందించిన మినీ కిట్లు జిల్లాకు 51 అందించారు. మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాల్లో ఈ కిట్లను ఉంచి వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా భూసార పరీక్షలు చేయించాలన్నది లక్ష్యం. కానీ నేటి వరకు కొన్ని మండలాల్లో మినీ భూసార పరీక్ష కేంద్రాలకు కావాల్సిన కరెంటు సౌకర్యం, నీటి వసతి, భద్రత లాంటి సమస్యలతో ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు.

మార్కెటింగ్ శాఖ వారు అన్ని వసతులు కల్పించాలి



వ్యవసాయ మార్కెట్‌లో భవనం కేటాయించారు. కానీ దానిలో పరీక్ష కేంద్రానికి అనుగుణంగా అన్ని వసతులు కల్పించి ఇవ్వాలి. అప్పుడు అందులో తగినంత సిబ్బందిని నియమించి పరీక్షలు నిర్వహిస్తాం.

– జ్యోతిర్మయి, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి

ఐర్ విధానం

▶ మొదటి పేజీ తరువాయి

నమోదుకావడం పరిపాటిగా మారింది. కొంతమంది సిబ్బంది తమకు అనుకూలమైన వారికి తక్కువ నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది. అయితే జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఉన్న పాత మీటర్లను తొలగించి కొత్తగా వచ్చిన ఎలక్ట్రానిక్ మీటర్లను బిగిస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీటర్లలో ఐర్ (ఇన్‌ఫ్రార్డ్ రీడింగ్) అనే నూతన విధానం అమలు లోకి తెచ్చారు. సిబ్బంది ప్రమేయం లేకుండానే బిల్లు నమోదవుతుంది. బోగస్ విద్యుత్ కనెక్షన్‌లను అరికట్టడానికి ఆధార్‌ను అనుసంధానం చేస్తున్నారు. ప్రతి కనెక్షన్‌కు వినియోగదారుడి ఆధార్, సెల్ ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో లోపాలను సరిదిద్దుకునేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

అధిక బిల్లులతో ఇబ్బందులు..

విద్యుత్ బిల్లుల వ్యవస్థ లోపభూయిష్టంగా మారింది .పూరిగుడిసెలకు కూడా వేలల్లో బిల్లులు వస్తుండటంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి, రెండు లైట్లు, ఫ్యాన్లు ఉన్నా వేలల్లో బిల్లులు వస్తుండడంతో అనేక సార్లు వారు ఆందోళనకు దిగిన సందర్భాలు ఉన్నాయి. అధికారుల వద్దకు బిల్లుల రశీదులు తీసుకుని వెళ్లిన వినియోగదారులకు నిరాశే ఎదురవుతోంది. తమకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు చేతులెత్తేస్తున్నారు. బిల్లు ఎంత వస్తుందో అంత చెల్లించాలని సిబ్బంది ఒత్తిడి తెస్తుండడంతో గత్యంతరం లేక అంతే చెల్లిస్తున్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో..

కొత్తగా అమర్చిన ఐర్ మీటర్లలో ఒక చిప్ ఆధారంగా బిల్లు నమోదు కానుంది. ఈ చిప్‌లో అన్ని స్లాబ్‌లకు సంబంధించిన వివరాలు నిక్షిప్త మవుతుంటాయి. సిబ్బంది బిల్లింగ్ యంత్రంతో మీటర్ వద్దకు వెళ్లి ఆ మీటర్ పక్కనే యంత్రం పెడితే చాలు . ఆటోమేటిక్‌గా ఎంత విద్యుత్ వాడుకున్నారో నమోదు అవుతుంది. దీని ఆధారంగా బిల్లు రశీదు వస్తుంది. సిబ్బంది యూనిట్ల సంఖ్యను చూడాల్సిన అవసరం ఉండదు. దానంతట అదే నమోదు చేసుకుంటుండడంతో ఎలాంటి తేడా రాదు.

పూర్తి కావొస్తున్న మీటర్ల బిగింపు ప్రక్రియ..

కొత్త మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి కావస్తోంది. డివిజన్ల వారీగా ఎస్పీ డీసీఎల్ అధికారులు వినియోగదారులకు మీటర్లను అమర్చుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 98 శాతం వరకు పూర్తి అయింది. మిగిలిన ఒక శాతం కావాల్సి ఉంది. అయితే కొత్త మీటర్లు బిగించి ఇందులో బిల్లింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలో ఐర్ విధానంలో 2,61,000 కొత్త మీటర్లు బిగించి బిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

ఆధార్, సెల్‌ఫోన్ నంబర్ల సేకరణ ..

వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కనెక్షన్ల ఆధారంగా ఆధార్ సంఖ్య, సెల్ ఫోన్ నంబర్ల వివరాలను సిబ్బంది సేకరిస్తున్నారు. వినియోగదారుడి సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేసి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు , ఇతర సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటి వరకు విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉంటే కార్యాలయంలో, సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్నారు. ఆధార్ ,సెల్ నంబర్ నమోదులతో ఫోన్‌లో సమాచారం అందిస్తే నేరుగా వినియోగదారుడి ఇంటికి వెళ్లి విద్యుత్ సమస్యలను తీరుస్తారు.

అవకతవకలు జరగకుండా చర్యలు



మీటర్ రీడింగ్ నమోదు విషయంలో అవకతవకలు జరగకుండా ఐర్ విధానంలో ఆధునిక మీటర్లు బిగించే ప్రక్రియ పూర్తి కావొస్తోంది. జిల్లాలో 98 శాతం ప్రక్రియ పూర్తి చేశాం. కొత్తమీటర్లు బిగించి ఐఆర్ విధానంలో బిల్లింగ్ చేస్తున్నాం. ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడే హుజూర్‌నగర్ నియోజక వర్గంలో పూర్తి చేశాం .మిగిలిన అన్ని ప్రాంతాల్లో ఈ విధానం అమలు చేస్తున్నాం. వినియోగదారులు తమ ఆధార్, సెల్ ఫోన్ నంబర్లు సిబ్బందికి వెంటనే ఇవ్వాలి. ఈ విధానంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తాం.

– శ్రీనివాస్ డీఈఈ, విద్యుత్ పంపిణీ సంస్థ , సూర్యాపేట

సరిహద్దులో అలర్ట్..!

- ఆలగడపలో చెక్‌పోస్ట్ ఏర్పాటు
- పండుగల నేపథ్యంలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలు

మిర్యాలగూడ రూరల్ :

ఆంధ్రా- తెలంగాణ సరిహద్దు గ్రామమైన మండలంలోని ఆలడగప మిర్యాలగూడ–కోదాడ రహదారిపై పోలీసు శాఖ చెక్‌పోస్టును ఏర్పాటు చేసింది. వినాయక చవితి, బక్రీద్ పండుగల నేపథ్యంలో జిల్లాలోకి అసాంఘిక శక్తులు ప్రవేశించే అవకాశాలు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా రూరల్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లా నుంచి నల్లగొండ జిల్లాలోనికి ప్రవేశించే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులు ఉంటే సమాచారం సేకరిస్తున్నారు. పండుగలు పురస్కరించుకుని జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అసాంఘిక శక్తులు ప్రవేశంచే అవకాశం ఉందనే సమాచారంతో చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎస్సై కుంట శ్రీకాంత్ తెలిపారు.



ఆలగడప వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్

ఇసుక అక్రమ రవాణాకు చెక్

మూసీనది ఒడ్డున ఆలగడపలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్ పోస్టుతో ఇసుక అక్రమ రవాణాదారులు ఆందోళన చెందుతున్నారు. చెక్ పోస్టు సమీపంలో అడ్డువేసి పరిస్థితులను, చెక్‌పోస్టు పనితీరును గమనిస్తూ ఉన్నారు. ఇక్కడి మూసీ నుంచి మిర్యాలగూడ పట్టణం, పలు గ్రామాలకు ఇసుక అక్రమ రవాణా సాగేది. చెక్‌పోస్టు ఏర్పాటుతో వారికి చెక్ పడింది. చెక్‌పోస్టు వల్ల ఇసుక అక్రమ రవాణా చేసే వారి ఆటలు చెల్లే పరిస్థితి లేక పోవడంతో ఇసుక తరలింపును కొన్ని రోజులు నిలిపి వేయాలనే సంకల్పంతో అక్రమార్కులు ఉన్నట్లు తెలుస్తోంది.

పశువుల అక్రమ రవాణాకు..

మండలంలోని అవంతీపురంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో వారానికి రెండు రోజులు మంగళవారం, శనివారం పెద్ద ఎత్తున సంత సాగుతుంది. కాగా ఇక్కడ అనుమతులు లేని(జీరో)వ్యాపారం సాగుతుంది. కాగా చెక్ పోస్టు ఏర్పాటుతో పశువుల, గొర్రెలు,మేకలు అక్రమ రవాణాకు బ్రేక్ పడినట్లయింది.

మృతదేహంతో రాస్తారోకో..

తిప్పర్తి : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తవిటి జానయ్య కరెంట్ షాక్‌తో మృతిచెందాడని ఆరోపిస్తూ గంగన్నపాలెం గ్రామస్తులు బుధవారం నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై మృతదేహంతో తిప్పర్తిలో రాస్తారోకో నిర్వహించారు. బాధిత కుటుంబానికి పరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని బీసీ కాలనీలో గత నెల రోజులుగా ఇళ్లకు విద్యుత్ షాక్ కోడుతుందని విన్నవించినా పట్టించుకోలేదని, దీంతోనే ఒక నిండు ప్రాణం బలైందని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాద్యులైౖ విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఎస్ఐ శివకుమార్ గ్రామస్తులతో చర్చించి ధర్నాను విరమింపజేశారు. అనంతరం పోస్ట్‌మర్టమ్ నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం విద్యుత్ అధికారులతో గ్రాస్తులతో పాటు జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ మాట్లాడారు. బాదిత కుటుంబానికి నష్ట పరిహారం కింద 2 లక్షలు, ప్రభుత్వ పక్షనా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అందే పరిహారం ఇచ్చే విధంగా చర్చించారు. దీంతో విద్యుత్ అధికారులు 2 లక్షలు 10 రోజుల్లో ఇచ్చెలా, తమ శాఖ ఆధ్వర్యంలో ప్రమాద పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు, బందువులు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం గ్రామానికి తరలించారు. సీఐ విశ్వప్రసాద్, ఎస్ఐ శావకుమార్‌తో పాటు ఇద్దరు ఏఎస్ఐలు, పలువురు కానిస్టేబు ళ్లు ఉన్నారు.



రాస్తారోకో చేస్తున్న గంగన్నపాలెం గ్రామస్తులు

పలువురి పరామర్శ..

కరెంట్ షాక్‌తో మృతి చెందిన తవిటి జానయ్య కుటుంబాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి అదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

100కిలోల నల్లబెల్లం స్వాధీనం

దామరచర్ల : దామరచర్ల మండలం వాడపల్లిలో లారీ యార్డు వద్ద బుధవారం అక్రమంగా తరలిస్తున్న 100కిలోల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్టు వాడపల్లి ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపారు. మండలంలోని జైత్రాం తండాకు చెందిన అజ్మీరా జమ్మా దాచేపల్లి నుంచి ఆటోలో 100 కేజీల నల్లబెల్లం, 10కేజీల పట్టికను తీసుకుని వస్తుండగా పట్టుకున్నామన్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి జమ్మా, ఆటో డ్రైవర్ అడావత్ అశోక్‌లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది కిషన్,కాషయ్య, సంతోష్ తదితరులున్నారు.

అర్వపల్లిలో చోరీ

అర్వపల్లి : పట్టపడలే దుండగులు తెగబడ్డారు. మండల కేంద్రం శివారులోని కాసర్లపహడ్‌కు వెళ్లేదారిలో ఉన్న దావుల కిష్టయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అయితే కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా దొంగలు తాళం పగులగొట్టి లోనికి వెళ్లి చోరీ చేశారు. ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందర చేశారు. సూట్ కేసు, బ్యాగులు కింద పడేశారు. గ్యాస్‌సిలిండర్, రూ. 1000 నగదును చోరీ చేశారు. సాయంత్రం వ్యవసాయ బావి వద్ద నుంచి కిష్టయ్య ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి తలుపులు తీసి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్సై పాపిరెడి ఘటనా స్థలిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కాలుజారి వాగులో పడిన బాలుడి మృతి

అడవిదేవులపల్లి : కాలుజారి వాగులో పడిన బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన గువ్వల కోటేశ్వర్‌రావు కుమారుడు అఖిల్(3) ఇంటి వద్దే ఆడుకుంటూ ఉన్నాడు. తల్లిదండ్రి వ్యవసాయ భూమి వద్దకు బైక్‌పై వెళ్తుండగా అఖిల్ ఏడ్చుకుంటూ వారిని అనుసరించాడు. అయితే తల్లిదండ్రి అఖిల్‌ను గమనించలేదు. ఈ క్రమంలో అఖిల్ వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న కృష్ణానది బ్యాక్ వాటర్ నీరుపాక వాగులో పడిపోయాడు. కాగా కుమారుడు వస్తున్న విషయాన్ని గమనించని తండ్రి కోటేశ్వర్‌రావు మధ్యాహ్నం ఇంటికి వెళ్లి చూడగా పిల్లవాడు ఇంటి వద్ద లేడు. చుట్టూ పక్కల వారిని విచారించగా పిల్ల వాడు మీ వెనుకనే ఎడ్చుకుంటూ వచ్చాడని చెప్పారు. దీంతో పరిసర ప్రాంతాల్లో చూడగా కనిపించలేదు. ఆ తరువాత గ్రామ సమీపంలోని నీరుపాక వాగు వద్దకు వెళ్లి చూడగా బాలుడు అఖిల్ మృతి చెంది శవమై తేలాడు. దీంతో తన కుమారుడు అఖిల్ శవంగా కన్పించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వీరి ఆర్తనాదాలు చూసిన స్థానికులు కూడా కంటతడి పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ సంఘటన స్థలంకు చేరుకుని వివరాలను అడిగి తె లుసుకున్నారు. అనంతరం బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అడవిదేవులపల్లి పోలీసులు తెలిపారు.



రోదిస్తున్న బాలుడి తల్లి



అఖిల్ మృతదేహం

నీటిలో మునిగి యువకుడి..

బొమ్మలరామారం : స్నానం చేయడానికి వెళ్లిన యువకుడు నీటిలో మునిగి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన వనం మహేష్(24) కొంత కాలంగా మూర్చ వ్యాధితో బాధపడుతున్నాడు.ఈ నేపథ్యంలో గ్రామ శివారులోని కొండ పోచమ్మ బావి వద్దకు స్నానం చేయడానికి వెళ్లాడు.మహేష్ బావిలో ఈత కొడుతు స్నానం చేస్తుండగా ఆకస్మత్తుగా ఫిట్స్ వచ్చాయి.దీంతో బావిలో మునిగి మృత్యువాత పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సైదులు తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధుడి మృతి

మిర్యాలగూడ అర్బన్: అనారోగ్యంతో వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన పట్టణంలోని విశ్వనాధ లాడ్జిలో బుధవారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండురోజులక్రితం లాడ్జిగదిలో అద్దెకు దిగిన వృద్ధుడు మృతిచెందడంతో గుర్తించిన లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న వన్‌టౌన్ సీఐ జి.వెంకటేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడిది జనగాం జిల్లా కేంద్రం త్రిపురారి నర్సింహ్మమూర్తి(73)గా గుర్తించారు. మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పింఛన్ కోసం వచ్చి..?

నర్సింహ్మమూర్తి పట్టణంలోని కోర్టులో గతంలో పనిచేసిన రిటైర్డ్ స్టెనోగా గుర్తించారు. పెంఛన్ డబ్బుల విషయంలో పట్టణానికి వచ్చి ఉంటాడని భావిస్తున్నారు. అనారోగ్య కారణాలతోనే అతడు మృతిచెందాడని, ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

యాదగిరిగుట్ట: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చేర్యాల మండలం నాగపురికి చెందిన నర్సయ్య (53) యాదగిరిగుట్ట నుంచి రాజపేట వైపునకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. అదే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ గౌరాయపల్లి శివారులో ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన నర్సయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందినట్టు 108 వైద్య సిబ్బంది తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ–2 నాగిరెడ్డి సందర్శించారు.

టూరిజం బృందం యాదాద్రి సందర్శన



నిర్మాణ పనులను వివరిస్తున్న కిషన్‌రావు, గీతారెడ్డి



మ్యాప్‌ను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

యాదగిరిగుట్ట (ఆలేరు) : ఇండియన్ ఇన్‌స్టూట్యూట్ ఆఫ్ టూరిజం ట్రావెల్ మెనేజ్‌మెంట్ కాలేజీ బృందం సభ్యులు బుధవారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆలయ ఈఓ గీతారెడ్డిలతో ఆలయ పునర్ నిర్మాణ పనులు ఏవిధంగ జరుగుతున్నాయనే విషయాలపై తెలుసుకున్నారు. ఒక గొప్ప ఆలయంగా యాదాద్రి ఏ విధంగా కట్టడాలు జరుపుతున్నారు.. శిల్పాలను ఏ విధంగా చెక్కుతున్నారు.. మొత్తం ఎంతా విస్తీర్ణంలో ఆలయాన్ని అభివద్ధి చేయబోతున్నారనే విషయాలపై బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలేజీ బృందం కోఆర్డినేటర్ సాయిహిందూ మాట్లాడుతూ టూరిజం ట్రావెల్ మెనేజ్‌మెంట్‌కు సంబంధించిన కోర్సులో 15 రోజుల పాటు ఆయా టూరిజం శాఖలపై అవగాహన పెంచుకోవడానికి పర్యటిస్తామని, అందులో భాగంగానే యాదాద్రి క్షేత్రాన్ని సందర్శించామని వెలడించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఇక్కడి ప్రభుత్వం చాలా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు ఆలయ అభివృద్ధికి సంబంధించిన పటాలను వివిధ దేశాల నుంచి వచ్చిన కాలేజీ ప్రతినిధులకు చూపెట్టారు. పెద్దగుట్ట, యాదాద్రి కొండపై ఏ విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయో వెల్లడించారు. కొండకింద దేవస్థానంకు సంబంధించిన తోటలో కాలేజీ బందం సభ్యులతో కలిసి శ్రమదానం చేశారు. అంతకు ముందు ఆలయంలో పూజలు చేసిన వారికి ఆచార్యులు శ్రీస్వామి అమ్మవార్ల ఆ శీస్సులను అందజేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు సత్యనారాయణ, రాంబో టంబో, మొగ్లి, పాదాంగాం, మహేష్ తదితరులున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం

34.5°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బావ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పీసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాయి

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



పశువుల్లో 'పొదుగు వాపు'.. నివారణ

హుజూర్‌నగర్ రూరల్ :

పాడి పశువులకు వచ్చే పొదుగు వ్యాధిని రొమ్ముమవాపు వ్యాధి అని కూడా పిలుస్తుంటారు. సాధారణంగా ఈవ్యాధి అపరిశుభ్ర వాతావరణం వల్ల వ్యాపిస్తుంది. తొలి ఈత పశువులలో వచ్చే పొదుగు వాపు వ్యాధి అత్యంత ప్రమాదకరమైందని హుజూర్‌నగర్ మండల పశువైద్యాధికారి కొండేటి వీరారెడ్డి హెచ్చరిస్తున్నారు. పశుపోషకులు పాడి పశువులపై మరింత శ్రద్ధ వహిస్తే ఈ వ్యాధిని నివారించవచ్చని సూచిస్తున్నారు. పొదుగు వాపు వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలు వివరాలు ఆయన మాటల్లోనే..



వాపునకు గురైన గేదె పొదుగు

కారణాలు..

- తొలిఈత పశువులు చూలు దశలో ఉన్నప్పుడు పొదుగు ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందక పోవడం.
- పొదుగు, రొమ్ములు అప్పుడే తయారు అవుతాయి. రొమ్ములు సున్నితంగా ఉంటాయి. కనుక పాలు తీసే సమయంలో రొమ్ము చేతి రాపిడికి గురై రొమ్ము వాపు వస్తుంది.
- వాపు ఎక్కువగా పశువు ఈనిన 2వ రోజు నుంచి 2 నెలల వరకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.



లక్షణాలు

- నాలుగు రొమ్ముల్లో పాలు ఎక్కువగా ఇచ్చే రొమ్ముకే ఈవాపు వస్తుంది.
- పాలు పితుకున్న సమయంలోనే రొమ్ము లావుగా వాచి ఎర్రగా గట్టిగా వేడిగా మారి నొప్పిగా ఉండి పాలు పిండనీయదు.
- ఫలితంగా పాలధార సన్నగా వస్తుంది.
- ఆరొమ్ము నుంచి వచ్చే పాలలో ఎటువంటి తేడా ఉండదు. మిగతా రొమ్ముల నుంచి వచ్చే పాల వలనే ఉంటాయి. కాని పాల దిగుబడి తక్కువగా ఉంటుంది.
- నిర్లక్ష్యం చేసిన ఎడల రొమ్ము చర్మం ఊడి గాయం ఏర్పడుతుంది. ఆవ్యాధి ఇతర రొమ్ములకు వ్యాపించే ప్రమాదం ఉంది. సరైన వైద్యం చేయించని ఎడల పాలు ఆగిపోయి రొమ్ములు ఊడిపోయే ప్రమాదం కూడా ఉంది.

చికిత్స

- గమనించిన వెంటనే వాపు మీద ఐస్ పెట్టాలి. తద్వారా దాని వాపు ఉధృతిని తగ్గించవచ్చు.
- పశువైద్యుని సలహా మేరకు వాపులకు, నొప్పులకు ఆంటీ హిస్టమిన్ ఇంజక్షన్ వేయించాలి.
- రొమ్ము చర్మం ఊడి గాయం ఏర్పడితే జింక్ మరియు బోరిక్ పౌడర్ రాయాలి.
- పొదుగు పునరుద్ధరణకు తగు విటమిన్‌లు, మినరల్స్ (ఖనిజ లవణముల మిశ్రమం) ఇప్పించాలి.
- రొమ్ముకు గాయం పెద్దగా ఉంటే యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఆ పశువుకు రెండు పూటలా ఇప్పించాలి.




డాక్టర్ కె. వీరారెడ్డి, పశువైద్యాధికారి

నివారణ చర్యలు

- పశువు ఈనడానికి నెల రోజుల ముందు నుంచి ఉదయం, సాయత్రం పొదుగును మర్ధన చేయాలి. తద్వారా రక్త ప్రసరణ పెరిగి పొదుగు ఆరోగ్యంగా తయారవుతుంది.
- పొదుగు అలవాటు పడే వరకు పాలను సున్నితంగా తీయాలి. రొమ్ము మొత్తాన్ని చేతిలోనికి తీసుకుని నెమ్మదిగా వత్తుతూ పాలు పిండాలి. కానీ బొటన వేలును మలిచి నొక్కి పిండటం, రెండు వేళ్లతో పాలు పిండటం చేయరాదు.
- పశువుకు సకాలంలో నట్టల నివారణ మందు తాగించాలి. తద్వారా పశువు ఆరోగ్యకరంగా, బలంగా ఉంటుంది.
- పశువు 8 నుంచి 10 నెలల చూడి (పొదుగు తయారుదశ) లోనే విటమిన్స్, మినరల్స్ (ఖనిజలవణ మిశ్రమము) ఇప్పించవలెను.
- పశువుకు విటమిన్ 'ఈ' మరియు 'సెలినియం' ఇంజెక్షన్‌ను ఈనడానికి 30 రోజుల ముందు ఒక దఫా మరియు ఈనిన తర్వాత 7వ రోజు రెండో దఫా ఇప్పించాలి.
- అలాగే విటమిన్ 'ఏ,డీ,ఈ' ఇంజెక్షన్ పశువు ఈనడానికి 15 రోజుల ముందు ఒక దఫా ఈనిన తర్వాత 5వ రోజు రెండో దఫా ఇప్పించాలి.

ఇలా చేసినట్లయితే పశువులను పొదుగు వాపు వ్యాధి నుంచి కాపాడమే కాకుండా పాల దిగుబడి పెంచుకోవచ్చు, డబ్బును కూడా ఆదా చేసుకోవచ్చు.



చికెన్ (సుగుణ) స్కిన్ రూ.141 | స్కిన్‌లెస్ రూ.165

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

సూర్యాపేటటౌన్ 9010203756
సూర్యాపేట రూరల్ 9703717761
సూర్యాపేట అర్బన్ 9848469626
భానుపురి 9010934426
తాళ్లగడ్డ 9912859928
పెన్‌పహాడ్ 9553529336
ఆత్మకూర్.ఎస్ 9347698456
దురాజ్‌పల్లి 9951048986
చివ్వెంల 9705346255





తాళ్లగడ్డ : చివ్వెంల మండలంలో జి.తిరుమలగిరిలో పోసిన సీసీ రోడ్డు ఒక్కరోజులోనే లేచిపోయింది. నాసిరకం కంకర, సిమెంటు కలిపి పోయడంతోనే ఇలా జరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.
– ఫొటో పంపిన వారు, సుమన్, జి.తిరుమలగిరి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

గణపయ్య పూజకు వేళాయె..

- వినాయక చవితికి విగ్రహాలు సిద్ధం
- ఊపందుకున్న విక్రయాలు
- సందడిగా 'పేట'లోని ప్రతిమల తయారీ కేంద్రాలు
- రేపే కొలువుదీరనున్న పార్వతీపుత్రుడు



విగ్రహాన్ని తీసుకెళ్తున్న యువకులు

భానుపురి :

వినాయక చవితి వచ్చిందంటే గ్రామాలు, పట్టణాల్లో వాడవాడలా పండుగ వాతావరణం. పట్టణం.. నగరం అన్నిచోట్ల వినాయకుడు కొలువుతీరుతాడు. రంగురంగుల మండపాలు..విద్యుత్తు దీపాల వెలుగుల్లో గణనాథుడు నవరాత్రులు పూజలు అందుకుంటాడు. మండలపాల వద్ద భజనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. ఈ నెల 25 నుంచి వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉత్సవ కమిటీలు మండపాలు, విగ్రహాల ప్రతిష్ఠ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పట్టణంలోని ఖమ్మంక్రాస్‌రోడ్డు, కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీ రోడ్డు వద్ద గల తయారీ కేంద్రాల్లో వినాయకుని విగ్రహాలు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే వేలాది విగ్రహాలు విక్రయానికి ఉండగా.. కొన్నింటికి తుది మెరుగులు దిద్దుతున్నారు. మొత్తానికి పేటలోని తయారీ కేంద్రాలు కొనుగోలుదారులతో సందడిగా కనిపిస్తున్నాయి.

ఫీటు నుంచి 12 ఫీట్ల వరకు ..

వినాయక నవరాత్రోత్సవాలు దగ్గరపడుతుండడంతో విగ్రహాలను తయారీదారులు వివిధ ఆకృతుల్లో రంగురంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డుతో పాటు జనగాంక్రాస్‌రోడ్డు ప్రాంతాల్లో ఆకర్షణీయమైన వినాయక విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో విగ్రహం అడుగును బట్టి రూ.100 నుంచి రూ.18 వేల వరకు ధర పలుకుతున్నాయి. ఇక చిన్నపాటి విగ్రహాలను అన్ని ప్రధాన కూడళ్లలో విక్రయించనున్నారు.

మొదలైన బుకింగ్‌లు ..

వినాయక చవితి ఈ నెల 25వ తేదీన కావడంతో విగ్రహాల కొనుగోలుకు పేటకు వివిధ గ్రామాల నుంచి ఉత్సవ కమిటీ సభ్యులు తరలి వస్తున్నారు. తమకు కావాల్సిన విగ్రహాలను ఎంచుకుని ముందుగా బుకింగ్ చేసుకుంటున్నారు. ఇప్పటికే పట్టణంలోని చాలా విగ్రహాలు బుకింగ్ అయ్యాయి. దీంతో పట్టణంలోని ఖమ్మంక్రాస్‌రోడ్డు, వ్యవసాయ మార్కెట్ రోడ్డు సమీపంలో సందడి నెలకొంది.

పీఓపీ విగ్రహాలు వాడొద్దని తెలిసినా ..

పర్యావరణానికి ముప్పుగా తయారైన రసాయనాలు, వివిధ రంగులతో తయారు చేసిన పీఓపీ విగ్రహాలను వాడొద్దని జిల్లా యంత్రాంగం చేస్తున్న ప్రచారంపై ప్రజల్లో అవగాహన పెరగడం లేదని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు. చాలాకాలంగా అలవాటు పడడం, పోటీపోటీ ఉండడంతో మట్టి విగ్రహాలను అంతగా కొనుగోలు చేయడం లేదు.

15 ఏళ్లుగా వ్యాపారం



సూర్యాపేటలో 10 ఏళ్లుగా వినాయక విగ్రహాల వ్యాపారం చేస్తున్నా. వినాయక ప్రతిమలను తయారు చేసి విక్రయిస్తున్నాం. సీజన్‌లో మాత్రమే వ్యాపారం ఉంటుంది. వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాధులకు మంచి గిరాకీ ఉంది. 15, 20 రోజులుగా బుకింగ్ చేసుకుంటున్నారు.
– **ముత్యాలు**, విగ్రహాల తయారీదారుడు

న్యూస్ బాక్స్

శ్రీనివాస్‌కు సన్మానం



శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ సిబ్బంది

సూర్యాపేట వ్యవసాయం : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న డి.శ్రీనివాస్ సూర్యాపేట అర్బన్ టీఎన్‌జీఓ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల మార్కెట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం డి. శ్రీనివాస్‌ను మార్కెట్ ఉద్యోగులు కలిసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మాతోటి ఉద్యోగి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్, సత్యనారాయణ, ఖాసీం, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యానికి మేలు



ధ్యాన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ సునితామోహన్ తదితరులు

సూర్యాపేట : ధ్యానం చేయడం ద్వారా ప్రతిఒక్కరి ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతోందని సూర్యాపేట డీఎస్పీ సునితామోహన్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందికి మూడు రోజుల పాటు శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ధ్యాన శిక్షణ శిబిరంలో భాగంగా రెండోరోజు కార్యక్రమానికి ఆమె హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఐ మొగిలయ్య, ధ్యానం శిక్షకురాలు కె.మమత, ఎస్‌లు, పోలీస్‌సిబ్బంది, హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది పాల్గొన్నారు.

'పేట'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక

సూర్యాపేట : సూర్యాపేట పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. బుధవారం పట్టణంలోని 33వ వార్డులో సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళలకు తడి, పొడి చెత్త బుట్టలు, మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని వార్డుల్లో ఇప్పటికే సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టామన్నారు. మిగిలిన చోట్ల కూడా రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలకు అన్ని వసతులు కల్పించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీలక్ష్మి, బత్తుల రమేష్, మున్సిపల్ అధికారులు సారగండ్ల శ్రీనివాస్, సురిగి శంకర్‌గౌడ్, మహ్మద్ గౌసుద్దీన్, రోజా తదితరులు పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ ప్రవళిక



చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : డీఈఓ

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈఓ వెంకటనర్సమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని నంబర్ –2 పాఠశాలలో డాక్టర్ పెండెం కృష్ణ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శంకరాచారి, గుండా రమేష్, ఉపాధ్యాయులు మహేష్, నరేందర్, నర్సింహ్మారావు, రషీద్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బీటీ రోడ్డు నిర్మించాలి



ఆత్మకూర్(ఎస్) : కోటపహాడ్ –తెట్టెకుంటతండా రహదారి గుంతలమయంగా మారింది. కంకర రోడ్డు కూడా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి సైతం రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం. ఎడ్లబండ్లు కూడా వెళ్లే పరిస్థితి లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మించాలి
- కోతి మల్లయ్య, కోటపహాడ్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

దూరవిద్యలోనూ 'సెమిస్టర్'

డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కొత్తగా చాయిస్ బేసిడ్ క్రెడిట్ సిస్టమ్

- దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్న యూజీసీ
- డిగ్రీ, పీజీల్లో చేరేందుకు నేడు గడువు
- 13 అధ్యయన కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ



నల్లగొండ :

డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యా విధానంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం అమలు చేస్తున్న పద్ధతికి స్వస్తి చెప్పి ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోనే తొలిసారిగా దూరవిద్యలో సెమిస్టర్ విధానం అమలు చేయడం జరుగుతోంది. యూజీసీ నిబంధనల మేరకు చాయిస్ బేసిడ్ క్రెడిట్ సిస్టమ్ ద్వారా అభ్యర్థులు సులువైన మార్గంలో వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందడమేగాక ఉత్తీర్ణులయ్యే అవకాశం ఏర్పడింది. రాష్ట్రంలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన ఓపెన్ యూనివర్సిటీల్లో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కొత్తగా ప్రారంభం కాబోతున్న సెమిస్టర్ విధానంపైన ఇప్పటికే కౌన్సిలర్లకు, విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీల్లో ప్రవేశాలు గురువారంతో ముగియనున్నాయి.

అధ్యయన కేంద్రాలు ఇవీ..

నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలు (నల్లగొండ), కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (మిర్యాలగూడ), ప్రభుత్వ జూనియర్ కాలేజీ (ఆలేరు), ఎస్వీ కాలేజీ (సూర్యాపేట), ప్రభుత్వ జూనియర్ కాలేజీ (నాగార్జునసాగర్), ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (దేవరకొండ), ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ (భువనగిరి), కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ (కోదాడ), ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ (నల్లగొండ), ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (రామన్నపేట), రామకృష్ణ డిగ్రీ కాలేజీ (హాలియా), ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ (హుజూర్‌నగర్), ప్రభుత్వ జూనియర్ కాలేజీ (మోత్కూరు).

అర్హులు వీరే..

గతంలో రెండు సార్లు అర్హత పరీక్ష రాసిన అభ్యర్థులు, ఓపెన్ ఇంటర్ పాసైనవారు, ఐటీఐ రెండేళ్లు పాసైన వారు, పాలిటెక్నిక్ పాసైనవారు అడ్మిషన్ తీసుకునేందుకు అర్హులు.

ఫీజుల వివరాలు..

బీఏ, బీకాం, సైన్స్ అభ్యర్థులు సెమిస్టర్‌కు రూ.2,150 ఫీజు చెల్లించాలి. ప్రాక్టికల్స్‌కు అదనంగా రూ.800లు చెల్లించాలి. ఎంఏ, ఎంకాం, ఎంబీఏ, ఎమ్మెస్సీల్లో ప్రవేశాలు కూడా గురువారంతో ముగియనున్నాయి. ఎంబీఏలో చేరాలనుకునే అభ్యర్థులు ఐసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత పొంది ఉండాలి. ఈ ఏడాది నుంచి ఎంబీఏ రెండేళ్ల కోర్సుగానే అమలు కానుంది. మూడేళ్ల కోర్సు కాలపరిమితిని తగ్గించారు. గతంలో నాలుగు సబ్జెక్టులు ఉండేవి. ఇప్పుడు సెమిస్టర్ విధానం కాబట్టి ఏడు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థులు తెలంగాణ స్టేట్ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో డెబిట్ లేదా క్రెడిట్ కార్డు ద్వారా దరఖాస్తు చేయాలి.

దేశంలోనే తొలిసారిగా..



ఎలాంటి విద్యార్హత లేకుండా డిగ్రీలో చేరాలనుకునే వారికి ఇదే చివరి అవకాశం. కొత్త అడ్మిషన్ల కోసం కొద్ది రోజులుగా జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నాం. అధ్యయన కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతోంది. డిగ్రీ నుంచి పీహెచ్‌డీ వరకు అడ్మిషన్లు పొందే అవకాశం ఉంది. దేశంలోనే తొలిసారిగా అంబేద్కర్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నాం. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– డా.బి.ధర్మానాయక్, నల్లగొండ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..

మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..

రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్‌వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

శిక్షణ తేదీలు

30.8.17 నుంచి 17.8.17 వరకు (25 రోజులు)

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

రిజిస్ట్రేషన్ తేదీలు

14.8.17 నుంచి 29.8.17 వరకు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు..

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల దగ్గర, నల్లగొండ.

వివరాలకు..

సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.

విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలి : పీడీఎస్‌యూ

నల్లగొండ టౌన్ : ఉన్నత చదువులకు గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లను ఇవ్వాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇందూరు సాగర్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయాలన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం పట్టణాలకు రావాలంటే వ్యయప్రయాసలు తప్పడం లేదని వాపోయారు. అలాగే సమయానికి బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులుఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీవీచారి, నూనె సురేశ్, జిల్లా నాయకులు బయ్యం వికాస్, దామెర రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ, పీజీ విభాగాల్లో బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్జీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నాగేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు సంబంధిత డిపార్ట్‌మెంట్లలో హాజరు కావాలని కోరారు. పోస్టులకు కనీస అర్హత సంబంధిత సబ్జెక్ట్ నుంచి పీజీలో 55 శాతంతో పాస్ అయి ఉండాలని, పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. డిగ్రీ విభాగంలో గణితం –01, రసాయనశాస్త్రం –01, ఇండస్ట్రీయల్ కెమిస్ట్రీ–01, పీజీ విభాగంలో ఆర్గానిక్ కెమిస్ట్రీ–01, ఎంకామ్–01 పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు.

నందకిశోర్‌కు ఉత్తమ సేవా పురస్కారం

సూర్యాపేట : మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సూర్యాపేటకు చెందిన అలువాల నందకిశోర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారం వరించింది. చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో నిర్వహించిన వేడుకల్లో రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ సేవలందించిన నందకిశోర్‌ను రామ్‌చరణ్ అభినందించారు. ఈ సందర్భంగా నాగబాబు, అఖిలభారత అధ్యక్షుడు స్వామి నాయుడుకు నందకిశోర్ కృతజ్ఞతలు తెలిపారు.



రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న నందకిశోర్

'హైవే' బాధితులకు పరిహారం

- జాతీయ రహదారి 365 నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోతున్న 144 మందికి అందుతున్న పరిహారం
- ఇప్పటికే బొల్లంపల్లి వాసులకు చెల్లించిన అధికారులు
- మరో మూడు గ్రామాల వారికి అవార్డు ఎంక్వైరీ నోటీసులు



అర్వపల్లిలో నోటీసు అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

అర్వపల్లి (తుంగతుర్తి) : మండలం మీదుగా నిర్మించే సిరోంచ–రేణిగుంట 365 జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే బొల్లంపల్లి గ్రామంలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించగా ప్రస్తుతం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, సీతారాంపురంలో చెల్లించడానికి అవార్డు ఎంక్వైరీ నోటీసులు ఇస్తున్నారు. ఈ విడతలో ఆయా గ్రామాల్లో 144 మందికి నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న వారు వెంటనే సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి తమ బ్యాక్‌ల ఖాతా, ఆధార్ నెంనంర్లు సరిచూసుకోవాలని తహసీల్దార్ పులి సైదులు కోరుతున్నారు. ఇళ్లు, భూములు, తోటలు కోల్పోతున్న 144 మందికి సుమారు రూ.3కోట్ల నష్టపరిహారం రానుందని చెప్పారు. బ్యాంక్ ఖాతా, ఆధార్ నంబర్లు సరిచూసుకోగానే 24గంటల్లో నష్టపరిహారం వారి ఖాతాల్లో జమ అవుతుందని ఆయన పేర్కొన్నారు. కాగా అర్వపల్లిలో రోడ్డుకు దేవాలయ భూములు, ఈ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి నష్టపరిహారం రావాల్సి ఉంది. త్వరలో వీరికి కూడా పరిహారం చెల్లిస్తామని తహసీల్దార్ చెప్పారు. నష్టపరిహారం పొందిన వారు రోడ్డుకు పోయే భూముల్లో పంటలు సాగు చేయవద్దని వారం రోజుల్లో పనులు మొదలవుతాయన్నారు. పంటలు వేస్తే నష్టపోవాల్సి వస్తుందని రైతులు అర్థం చేసుకుని పంటలు సాగు చేయవద్దని సూచించారు.

జర్నలిస్టులంతా హెల్త్‌కార్డులు పొందాలి



సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాలకు భరోసానిస్తూ అందిస్తున్న హెల్త్ కార్డులను జర్నలిస్టులంతా పొందాలని టీయూడబ్ల్యూజేహెచ్ (143) యూనియన్ జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో జరిగిన ఆ సంఘం నియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధించడంలో సంఘం ముందంజలో ఉందన్నారు. అనంతరం ఆ సంఘంనియోజకవర్గ అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయినిశ్రీనివాసరావు,పోతుగంటి వెంకటేశ్వర్లు, టి.రమేష్‌రెడ్డి, కె.ఎల్లయ్య, ప్రవీణ్‌రెడ్డి, శోభన్‌బాబు, క్రాంతికుమార్, శ్రీనివాసరావు,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జాగృతి' జిల్లా వైద్య విభాగం కన్వీనర్‌గా కోట రామారావు



గరిడేపల్లి (హుజూర్‌నగర్) : తెలంగాణ జాగృతి జిల్లా వైద్యవిభాగం కన్వీనర్‌గా మండలంలోని కీతవారిగూడెంకి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోట రామారావును నియమిస్తూ ఆ సంస్థ అధ్యక్షురాలు, ఎంపీ కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేసినట్లు బుధవారం గరిడేపల్లిలో ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాజీవ్‌సాగర్, నవీనఆచారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఐఈఆర్‌పీ పోస్టులను భర్తీ చేయాలి



నాగారంలో మాట్లాడుతున్న రామకృష్ణ

నాగారం (తుంగతుర్తి) : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఇన్‌క్లూజింగ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ (ఐఈఆర్‌పీ) పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఇన్‌క్లూజింగ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నల్లగంటి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఐఈఆర్‌పీ పోస్టులను భర్తీచేసి వికలాంగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు జరగాలంటే తెలంగాణ ప్రాంతంలో ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక టీచర్‌ను నియమించాలన్నారు. పాఠశాలల్లో సాధారణ విద్యార్థులకు 1:30 ప్రకారం ఉపాధ్యాయులను నియమించినట్లే, వికలాంగ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో 1:8 ప్రకారం ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రతి మండలానికి ఐదుగురు ప్రత్యేక ఉపాధ్యాయులను, కొత్త మండలాల్లో భవిత కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రావు, రమేష్, ఉపేందర్, మధుకర్, అప్పారావు, గుండగాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చర్చి నిర్మాణానికి అనుమతించాలని ఎస్పీకి వినతి



ఎస్పీకి వినతిపత్రం అందిస్తున్న బాధితులు

సూర్యాపేట క్రైం : చర్చి నిర్మాణ పనులకు అనుమతించాలని కోరుతూ మేళ్లచెరువు గ్రామానికి చెందిన పాస్టర్ జోయెల్‌రాజు బుధవారం ఎస్పీ పరిమళహననూతన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోయెల్‌రాజ్ మాట్లాడుతూ 2003 సంవత్సరం నుంచి అదే గ్రామానికి చెందిన ఎండీ.గఫూర్ ఇప్పటి వరకు పలుమార్లు చర్చిపై, మా ఇంటిపై దాడులు చేస్తూ మానసికంగా వేధించడమే కాకుండా, చంపుతానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. తనకు ప్రాణహాని ఉందని వెంటనే గఫూర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో రేఖల భద్రాద్రి, దుర్గం ప్రభాకర్, పెదపంగు శశికాంత్, చంద్రశేఖర్, రూబేన్, కళమ్మ, రూతమ్మ, ఉన్నారు.

ఆదేశాలు అమలు చేయాలి

నూతనకల్ (తుంగతుర్తి) : ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వాలు అమలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బందు క్రిష్ణయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2004 తరువాత ఉద్యోగాల్లో చేరిన వారికి పెన్షన్ సౌకర్యం లేకపోవడం వలన ఉద్యోగ విరమణ అనంతరం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు గిలకత్తుల జీడ య్యగౌడ్, బి.హన్మంతరావు, రామస్వామి, పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి : చలసాని

సూర్యాపేట : ఈ నెల 27న చింతలపాలెం మండలంలోని వజినేపల్లి పులిచింతలలో నిర్వహించనున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖా మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జాతీయ, రాష్ట్ర నాయకులు దేవులపల్లి అమర్, శ్రీనివాసరెడ్డి, నరేందర్‌రెడ్డి, కొంజేటి సత్యనారాయణ, నగునూరి శేఖర్, విరహత్ అలీ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

జాతీయ సదస్సును జయప్రదం చేయాలి



జెండాను ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఆగస్టు 29న హైదరాబాద్‌లో జరిగే దళిత శోషణ్ ముక్తి మంచ్ (డీఎస్‌ఎంఎం) జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి కోటగోపి పిలుపునిచ్చారు. డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలు విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పుల మల్సూర్ చౌరస్తాలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జెండావిష్కరించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ దళితులను అవమానకరంగా చూడటం సిగ్గు చేటన్నారు. ఆగస్టు 27 ,28 తేదీల్లో జరిగే డీఎస్ఎంఎం సమావేశాల్లో కర్తవ్యాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కొండేటి ఉపేందర్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, ఆ సంఘం నాయకులు మొకెర్ల వెంకన్న, చింత మహేష్, నాగరాజు, చరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని విజయలక్ష్మి థియేటర్ ఎదురుగా గల ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన శిక్షణ కేంద్రంలో ఈ నెల 24న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ కేంద్రం నిర్వాహకులు దొంతగాని మట్టపల్లిగౌడ్, కేతిరెడ్డి విజయలక్ష్మి కోరారు. బుధవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ వివిధ కార్పొరేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీయువకులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

శాస్త్రీయ విద్యావిధానానికి పోరాడాలి

నూతనకల్ (తుంగతుర్తి) : శాస్త్రీయ విద్యావిధానం కోసం విద్యార్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల విద్యాసాగర్ పిలు పునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో నిర్వహించిన ఆ సంఘం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా, ఉపాధి అవకాశాలను కల్పించే విద్యావిధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మారుతున్న కాలానుగుణంగా విద్యావిధానంలో మార్పులు తీసుకురావడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చదువుకున్న ప్రతి విద్యార్థి తన చదువుతో భవిష్యత్‌లో ఉపాధి పొందే విధంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలని దీనికోసం ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన పోరాడుతోందన్నారు ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్, రాష్ట్రకమిటీ సభ్యులు, మట్టిపల్లి వెంకట్, సానబోయిన ఉపేందర్, ప్రవీణ్, సైదులు, మహేష్, సందీప్, నవీన్, ఉపేందర్, నాగార్జున్ పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ

ఘసూర్యాపేటటౌన్ : పట్టణంలోని నంబర్–2 ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులకు ఎఫెక్టివ్ కమ్యునికేషన్ స్కిల్స్ అనే అంశంపై బుధవారం ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని డీఈఓ వెంకటనర్సమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ సురేంద్రమోహన్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన శిక్షకులు జేవీ.రమణారాజుచే నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆంగ్లంపై ఉన్న భయం పోగొట్టి.. ఆంగ్ల భాషలో నైపుణ్యం సాధించే లక్ష్యంతో ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ నిపుణులు, రీసోర్స్ పర్సన్ రమణరాజు మాట్లాడుతూ ప్రపంచమే ఒక గ్రామంలాగా తయారవుతున్న నేటి హైటెక్ యుగంలో ఆంగ్ల భాష పరిజ్ఞానం లేనిదే మనుకు మనుగడ లేదన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి గోనె రవి, ఆత్మకూర్.ఎస్, చివ్వెంల, మోతె, సూర్యాపేట మండలాల్లోని 49 మంది ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27న అండర్-19 అథ్లెటిక్స్ ఎంపికలు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ –19 విభాగంలో అథ్లెటిక్స్ సెలక్షన్స్ ఈ నెల 27వ తేదీ ఆదివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు డీఐఈఓ రుద్రంగి బుధవారం రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు. 01.01.1999 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. ప్రతి కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని తెలిఆరు. వివరాలకు సెల్ : 8519992170 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నిబంధనలు పాటిస్తే..

పండుగే !

గణేశ్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తప్పనిసరి

మీకోసం

హుజూర్‌నగర్ రూరల్/ యాదగిరిగుట్ట (ఆలేరు), పెద్దవూర (నాగార్జునసాగర్) :



తొలిపూజలు అందుకునే ఆదిదేవుడు.. విఘ్నేశ్వరుడు. అంతటి మహిమాన్వితమైన వినాయక చవితి పండుగ రానే వచ్చింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో ఇప్పటికే భక్తులు ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. విగ్రహ మండపాల ఏర్పాటు, పూజలు, ఊరేగింపు, నిమజ్జనం ఇలా ప్రతి సందర్భంలో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే నిజంగా వినాయక నవరాత్రులు విజయవంతం అయినట్లే. లంబోదరుడి కృపాకటాక్షాలు మనకు లభించినట్లే. అలాంటి సంతోషాలు కలిగితేనే ప్రతి ఇంట్లో పండగ వాతావరణం వెల్లివిరుస్తుంది. ఈనేపథ్యంలో నిర్వాహకులు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలపై ప్రత్యేక కథనం..

అప్రమత్తతే ముఖ్యం..

వినాయక నవరాత్రోత్సవాలంటేనే సామూహిక వేడుకలు, సాయంత్రం అయిందంటే మండపాల వద్ద భక్తులు గణనాథుని దర్శనం కోసం బారులు దీరుతారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో చోరీలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటిపై నిర్వాహకులు ఒక నిఘానేత్రం ఉంచాలి. అవసరమైతే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే మంచిది. మండపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళ పడుకుంటే విగ్రహాలకు గాని, మండపాలకు గాని ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తగా చూసుకోవచ్చు.

ఖర్చులు తగ్గిస్తేనే మేలు..

వినాయక చవితి వచ్చిందంటే పిల్లలు, యువతీ యువకులకు పట్టలేనంత ఉత్సాహం వస్తుంది. ఈసమయంలో నిర్వాహకులు చందాలు వసూలు చేస్తుంటారు. అయితే డిమాండ్ చేయకుండా భక్తులు ఇచ్చింది తీసుకోవడం శ్రేయస్కరం. అలంకరణకు, ఇతరత్రా అధికంగా ఖర్చు చేయడం కంటే అన్నదానాలు, పిల్లలకు విజ్ఞాన, వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం సముచితంగా ఉంటుంది.

భక్తికే ప్రాధాన్యం..

పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉండే మండపాల వద్ద శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలి. కొందరు మండపాల వద్ద రోజంతా మైక్‌ల ద్వారా పాటలతో హోరెత్తిస్తుంటారు. ఇలా చేయడం వల్ల ఇతరులను ఇబ్బంది పెట్టిన వారవుతారు. సాధ్యమైనంత వరకు శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలి. భక్తిగీతాలు, భక్తి సంప్రదాయ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నవరాత్రులు, నిమజ్జన సమయంలో మద్యం తాగడం, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు, పనులు చేయకుండా ఉండాలి.

పకడ్బందీగా మండపాల నిర్మాణం..

గణనాథులు కొలువుదీరేందుకు ఏర్పాటు చేసే మండపాలు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలి. నిర్మాణానికి ఉపయోగించే కర్రలు, సామగ్రి నాణ్యమైనవి వాడాలి. ఇలా చేయడం ద్వారా గాలి దుమారం వచ్చినప్పుడు పడిపోకుండా ఉంటాయి. గణేశుని ప్రతిమల వద్ద దీపాలు వెలిగిస్తుంటారు. వాటి దగ్గరలో వివిధ రకాలుగా అగ్నిని ప్రజ్వలింపజేసే సామగ్రి (వస్త్రాలు, పూలదండలు, అలంకార సామగ్రి, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటివి) ఉంచకూడదు. రహదారికి అడ్డంగా వినాయక మండపాలను ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వీలైనంత వరకు ఖాళీ స్థలాలలో ఏర్పాటే చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుంది. అలాగే ఖాళీ స్థలాలలో ఆయా యజమానుల అనుమతి తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలి.

విద్యుత్ ప్రమాదాలకు దూరంగా..

చాలా మండపాల నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్లు అనధికారికంగా తీసుకుంటారు. ఇక్కడే ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతుంది. అధికారిక కనెక్షన్ అయితే విద్యుత్ సిబ్బంది వచ్చి పరిశీలించి ప్రమాదాలకు అవకాశం లేకుండా వైరింగ్ వంటివి అన్నీ సక్రమంగా ఉండే విధంగా కనెక్షన్ మంజూరు చేస్తారు. ఇది భద్రతకు భరోసా ఇస్తుంది. మండపాలను విద్యుత్ తీగల కింద ఏర్పాటు చేయవద్దు. అలాంటి పరిస్థితి ఉంటే విగ్రహాలను వాహనాల నుంచి దించేటప్పుడు, మండపంలో ప్రతిష్ఠించేటప్పుడు చుట్టుపక్కల పైభాగాల్లో పరిశీలించి చూసుకోవడం ఉత్తమం.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి..



అల్లర్లకు తావివ్వకుండా వినాయక చవితి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. వినాయక మండపాల ఏర్పాటుకు తప్పని సరిగా పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలి. విద్యుత్ శాఖ అనుమతితోపాటు అగ్నిమాపక కేంద్రాల నుంచి కూడా అనుమతులు ఉండాలి. నిర్వాహకులు ఎలాంటి అసాంఘిక చర్యలకు తావివ్వకూడదు. డీజే వాడకూడదు. మైక్ పర్మిషన్ తీసుకోవాలి. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించినా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- వరాల నర్సింహారెడ్డి, సీఐ, హుజూర్‌నగర్

మదర్ డెయిరీలో పాలు పోస్తున్న రైతులు



మన ఊరు

కప్రాయి

పాల

- కప్రాయిపల్లిలో ప్రతి ఇంట్లో పాడి సంపద
- గ్రామంలో నాలుగు కేంద్రాల ద్వారా రోజుకు 1,2
- పలువురు రైతులు స్వయంగా డెయిరీ ఫాంల నిర్వహణ
- ప్రభుత్వం ప్రోత్సాహమం

ఆత్మకూరు(ఎం)(ఆలేరు) :

కప్రాయిపల్లి గ్రామానికి పాడి పరిశ్రమే జీవనాధారం. ఒకప్పుడు గ్రామంలో పది, ఇరవై లీటర్ల చొప్పున కేంద్రాలకు పాలు పోసిన రైతులు నేడు వేల లీటర్లు ఉత్పత్తి చేసి డైయిరీ ఫాంల ఏర్పాటు స్థాయికి ఎదిగారు. ఒకప్పుడు గ్రామంలో మదర్‌డెయిరీ మాత్రమే పాల సేకరణ చేపట్టేది. ప్రస్తుతం పాల ఉత్పత్తి అధికం కావడంతో ప్రభుత్వ, ప్రైవేట్ కలిపి నాలుగు పాల సేకరణ కేంద్రాల వరకు ఉన్నాయి. మండలంలోనే అత్యధికంగా రోజుకు 30 క్యాన్ల వరకు పాల దిగుబడి ఉంటుంది. అంటే దాదాపు 1,200 లీటర్లు. గ్రామస్తులు 1998 వరకు భువనగిరి పాల శీతలీకరణ కేంద్రానికి పాలు ఎగుమతి చేశారు. 2000లో మోత్కూరులో మదర్ డెయిరీ ఏర్పాటు అయిన తర్వాత పాలశీతలీకరణ కేంద్రానికి పాలు ఎగుమతి చేస్తున్నారు.

1969లో మొదటి పాల సేకరణ కేంద్రం ఏర్పాటు

1969లో గ్రామంలోని పర్నె లక్ష్మీనర్సింహారెడ్డి తన ఇంట్లో పాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 1972లో పాల కేంద్రం రిజిస్ట్రేషన్ అయింది. అప్పటి నుంచి కేంద్రం ఇం హించారు. 2008లో రూ. 2లక్షలతో పాల కేంద్రం భవనం నిర్మించగా అప్పటి ఎమ్మెల్యే వి. పురుషోత్తంరెడ్డి ప్రారంభి ప్రస్తుతం ఆ భవనంలోనే మదర్‌డెయిరీని నిర్వహిస్తున్నారు ప్రస్తుతం రోజుకు 200 మంది రైతులుపైగానే పాలు పోస్తు నెలకు రూ. 3 లక్షలు రైతులకు బిల్లులు చెల్లిస్తుంటారు.

గ్రామీణ పశువుల దవాఖానా ఏర్పాటు

గ్రామంలో పాడి పశువులు అధికంగా ఉండడంతో ఇక్కడ వైద్యశాల ముఖ్యంగా భావించి గ్రామీణ పశువైద్యశాలను త్వం ఏర్పాటు చేసింది. గ్రామంలో సుమారు 3,000ల పా వుల వరకు ఉన్నాయి. దీంతో వాటి చికిత్స నిమిత్తం గ్రామీ

ఆమోదించారు

- ప్రశాంతంగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- నిర్మాణానికి మెజా





కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు

చిట్యాల (నకిరేకల్) :

ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట మండల ప్రజలు ఆమోదించారు. మెజారిటీ రైతులు, ప్రజలు ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలంగా మాట్లాడారు. సుమారు యాభై మంది తమ అభిప్రాయాలు తెలుపగా, వివిధ సంఘాలు, కులవృత్తిదారుల ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను అధికారులకు అందజేశారు. చిట్యాలలో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా జేసీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సేకరించిన ప్రజల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం, అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖలకు పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని, వారికి ప్రభుత్వ

పల్లిలో ఓ రైతు ఇంటి ముందున్న పాడిపశువులు



కప్రాయిపల్లి గ్రామ వివరాలు..

జనాభా	: సుమారు 2,200
ఓటర్లు	: సుమారు 1,500
ఇళ్లు	: 450
రైతులు	: 400 మంది
పాడి పశువులు	: సుమారు 3,000
గ్రామ విస్తీర్ణం	: 30 ఎకరాలు
సాగు విస్తీర్ణం	: 800 ఎకరాలు
ముఖ్యమైన పంటలు	: వరి, పత్తి

షార్ప్ కట్టర్ మిషన్ ద్వారా పశువులకు పచ్చిగడ్డి దాణాను సిద్ధం చేస్తున్న రైతు



ఆ గ్రామంలో ప్రతి ఇల్లు పాడి పంటలతో కళకళలాడుతుంటోంది. తెల్లవారుజామున, సాయంత్రాన ఏ ఇంటికెళ్లినా క్షీరధారలే కనిపిస్తుంటాయి. ఆ ఊరిలో పల్లెజనాభా కంటే పాడి పశువుల సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. దీనిని బట్టి చూస్తే పాడి సంపదపై వారికి ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఓవైపు వ్యవసాయం పనులు, మరోవైపు పాడిపరిశ్రమ నిర్వహించుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. ఆత్మకూర్ (ఎం) మండలం కప్రాయిపల్లి రైతులు. రోజుకు సుమారు 1200 లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్న ఈ గ్రామంపై ప్రత్యేక కథనం.

పల్లె

200 లీటర్ల పాల సేకరణ
దించాలని వినతి

మొదట
సేకరణ
ల్లోనే నిర్వ
ంచారు.
ంటారు.
పశు
ప్రభు
డి పశు
ణ పశు

వుల దవాఖానాను 1998లో అప్పటి హోంమంత్రి ఎ.మాధవరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ పశువుల వైద్యశాల ద్వారానే ప్రస్తుతం పాడి పశువులకు చికిత్సను అందిస్తున్నారు.

వివిధ రకాల పశుగ్రాసం సాగు

అధిక పాల ఉత్పత్తి కోసం ఇక్కడి పాడి రైతులు పలు రకాల పశుగ్రాసాలను సాగు చేస్తున్నారు. పశువులకు పశుగ్రాస సమస్య ఉత్పన్నం కాకుండా చూస్తున్నారు. అందులో భాగంగా కోన్, న్యూసర్లు, బండజొన్న, ప్యార తదితర గడ్డి విత్తనాలను సాగు చేస్తున్నారు. గడ్డి దుర్వినియోగం కాకుండా షార్ఫ్ కట్టర్ మిషన్ ద్వారా గడ్డిని కట్ చేసి పశువులకు దాణాగా అందజేస్తున్నారు.

రైతులే స్వయంగా ఫాంల నిర్వహణ

ఒకప్పుడు ఒకటి రెండు పాడి పశువులతో పరిశ్రమను నిర్వహించిన రైతులు అంచెలంచెలుగా వృద్ధి చేసుకుంటూ నేడు డెయిరీ ఫాంల నిర్వహణ స్థాయికి తీసుకెళ్లారు. గ్రామంలోని రైతులు బొట్టు అబ్బయ్య, నూనెముంతల బుచ్చిరాములు, నూనెముంతల భిక్షం, తుమ్మల వెంకట్‌రెడ్డి, బొట్టు నవీన్, గాదెగాని మధు,పర్నె నర్సింహారెడ్డి తదితరులు డెయిరీ ఫాంలను నిర్వహిస్తున్నారు. గ్రామంలో పాల దిగుబడి అధికంగా ఉండడంతో మదర్ డెయిరీతో పాటు విజయ, దొడ్ల, జెర్సీ పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయి. నాలుగు పాల కేంద్రాల ద్వారా రైతులు ప్రతిరోజు 30 క్యాన్లు (1200 లీటర్లు) పాలను పాలశీతలీకరణ కేంద్రాలకు ఎగుమతి చేస్తున్నారు.



పాలు పితుకుతున్న రైతు

1969లో ప్రారంభించా..



నేను 1969లో రెండు పాడి పశువులతో పరిశ్రమను స్థాపించా. ఇప్పుడు 20 పాడి పశువులతో డెయిరీ ఫారం నిర్వహిస్తున్నా. నీళ్ల ధరను చూసుకున్నట్లయితే పాల ధర తక్కువగా ఉంది. పాల ధర పెంచాలి.

- ఎన్. బుచ్చిరాములు, పాడి రైతు

రోజుకు ఐదు లీటర్ల పాలు పోస్తా..



నాకు నాలుగు పాడి పశువులు ఉన్నాయి. రోజుకు ఐదు లీటర్ల పాలు పోస్తున్నా. నాకు 5 ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉంది. అందులోనే పశువులను మేపుతాను. మంచి ఆదాయాన్ని ఇస్తున్నాయి. ప్రైవేట్ డెయిరీలోనే పాలు పోస్తున్న .

- అంబటి యాదగిరి, పాడి రైతు

ప్రభుత్వం ప్రోత్సహించాలి



పాడి పరిశ్రమ నిర్వహణ చాలా కష్టం అయినప్పటికీ మా గ్రామంలో రైతులందరూ దానిపైనే మక్కువ చూపుతున్నారు. పాడి పరిశ్రమ ఒక రకంగా మాకు చాలా సంతృప్తినిస్తుంది. కానీ మా కష్టానికి తగిన ఫలితం రావడం లేదు. పాడి పరిశ్రమను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలి.

- బొట్టు అబ్బయ్య, పాడి రైతు

వెంటాడుతున్న సమస్యలు

పాడి పరిశ్రమ ఇక్కడి రైతులకు మంచి లాభాలే ఇస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. పూర్తిగా పాడి పరిశ్రమ మీదనే ఆధారపడ్డ గ్రామానికి పాడి పశువుల కొనుగోలుకు 20 ఏళ్ల క్రితం బ్యాంకు రుణాలను మంజూరు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు బ్యాంక్ రుణాలను ఇవ్వలేదు. అంతేగాకుండా నీళ్ల ధరతో పోల్చుకుంటే పాల ధర చాలా తక్కువగా ఉందని పాడి రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో భాగమైన పౌల్ట్రీ పరిశ్రమకు ఉచితంగా ఇస్తున్నట్లుగానే డెయిరీ ఫామ్‌కు కూడా ఉచితంగా కరెంట్, సబ్సిడీపై పరికరాలను ఇవ్వాలని కోరుతున్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి



గ్రామంలో 1969లో పాల కేంద్రం ఏర్పాటైంది. గ్రామంలో ప్రైవేట్ డెయిరీలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు మదర్‌డెయిరీ కేంద్రంలోనే ఎక్కువగా పాలు పోస్తున్నారు. మదర్‌డెయిరీ పాడి రైతుల కోసం కాకుండా వారి కుటుంబాల సంక్షేమానికి కూడా కృషి చేస్తుంది.

- గొలనుకొండ సోమయ్య, పాల సంఘం చైర్మన్

ం..!

ర్టీ ప్రజలు ఓకే

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్‌జీఓ సంఘం ప్రతినిధి విజయారెడ్డి మాట్లాడుతూ తగిన నిబంధనలు పాటించకుండా ప్రాజెక్టును నిర్మిస్తున్నారని ప్రశ్నించడంతో పలువురు టీఆర్‌ఎస్ నాయకులు ఆయన్ని మాట్లాడకుండా అడ్డుపడ్డారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్లగొండ డీఎస్పీ సుధాకర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ గుత్తా ఖేందర్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు ముల వీరేశం, నల్లమోతు భాస్కర్‌రావు, కాలుష్య యంత్రణ మండలి ఈఈ పి.జవహార్, ఏఈ రాజేందర్, ర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్ సీహెచ్.విశాలాక్షి, ఎంపీ డీ జి.కాంతమ్మ, ఎంపీపీ బట్టు అరుణ అయిలేష్, జెడ్పీ సీ శేపూరి రవీందర్, ఏఎంసీ చైర్మన్ గోధుమగడ్డ పద్మ లందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదు, ఎంపీటీసీలు ఎద్దులపురి క్రిష్ణ, రెముడాల మల్లేష్, గిల్ విండో చైర్మన్లు నర్రా మోహన్‌రెడ్డి, అంతటి నివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వృథా నీటిని అరికట్టవచ్చు..



• **గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ, నల్లగొండ**

ప్రతిఏటా 1500 టీఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ఒడిసి పట్టుకోవచ్చు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద నీటిని స్థిరీకరణ చేసుకోవచ్చు. తద్వారా ఆయా ప్రాంతాల్లోని వేలాది ఎకరాలకు సాగు నీరందించవచ్చు.

అదనంగా 55 వేల ఎకరాలకు సాగునీరు



• **వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్**

వేలాది ఎకరాలకు సాగు నీరు అందించాలనే సంకల్పంతోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పూర్తయితే రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లోని 55 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టుతో భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం ఇచ్చేందుకు కృషి చేస్తాం. మెజారిటీ ప్రజలు ప్రాజెక్టుకు అనుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు.

అపోహలు నమ్మొద్దు



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 15 గ్రామాలలో 791 ఎకరాల భూములు రైతులు కోల్పోతున్నారు. పరిహారం చెల్లింపు విషయంలో రైతులతో సంప్రదింపు చేసి తగిన న్యాయం చేస్తాం. రైతులు ఎలాంటి అపోహలు నమ్మొద్దు.

- హైదర్‌ఖాన్, ఈడీ, కాళేశ్వరం ప్రాజెక్టు

మాకు న్యాయం చేయాలి



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మాకున్న పది ఎకరాల వరి పొలంలో 7.2 ఎకరాల భూమి పోతుంది. జీవనోపాధికి ఇబ్బందిగా మారుతుంది. మేము కోల్పోయిన భూమిని మరో చోట ఇచ్చి న్యాయం చేయాలి.

- చెర్కుపెల్లి మహేష్, నిర్వాసితుడు, గుండ్రాంపల్లి, చిట్యాల మండలం

అలాయిమెంట్ గందరగోళం పరుస్తుంది



మా భూము లున్న చోట మూడు రకాల అలాయిమెంట్‌ను అధికారులు తయారు చేశారు. దీంతో మాకున్న భూములలో ఎక్కడి నుంచి ప్రాజెక్టు కాల్వ నిర్మాణం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. ప్రాజెక్టుపై మాకు పూర్తి వివరాలు తెలపాలి.

- సాయిబాబు, కొమ్మాయిగూడెం, రామన్నపేట మండలం

నృసింహుడికి ప్రత్యేక పూజలు



ఆలయంలో గజవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట (ఆలేరు) :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం నిత్యపూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉత్సవమూర్తులకు ఆరాధన నిర్వహించి, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా మండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, అష్టోత్తర పూజలు వేడుకగా నిర్వహించారు. అనంతరం భక్తులు పక్కనే ఉన్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. సాయంత్రం సంప్రదాయంగా సేవల ఊరేగింపు జరిగింది.

కేసీఆర్ పాలనను కొట్టివేయాలి







జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, గద్దర్

- అట్టడుగు వర్గాల సంక్షేమం కోసమే టీ–మాస్ ఆవిర్భావం
- టీఆర్ఎస్ మూడేళ్ల పాలనలోనే అన్ని వర్గాల ప్రజలనుంచి వ్యతిరేకత
- టీ–మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు తమ్మినేని, గద్దర్

నల్లగొండ రూరల్ :

ప్రభుత్వం అసమగ్రంగా జారీ చేస్తున్న వివిధ రకాల నోటిఫికేషన్లను కోర్టులు కొట్టి వేస్తున్న తరహాలోనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యమై కేసీఆర్ పాలనను కొట్టివేయాలని టీ–మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలో నిర్వహించిన టీ –మాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభలో వారు మాట్లాడారు. తాము నోటిఫికేషన్లు ఇచ్చినా కోర్టులు కొట్టి వేస్తున్నాయని పాలకులు విద్యార్థుల దృష్టి మళ్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఏర్పాటుతో లక్షల్లో ఉద్యోగాలు వస్తాయని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, స్వరాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ విధానమే ఉండదని ప్రకటించిన సీఎం ఏ ఒక్కటి అమలు చేయకుండా తన కుటుంబంలో మాత్రం ఉద్యోగాలు ఇప్పుకున్నారని విమర్శించారు. మాటల గారడితోనే మూడేండ్ల పాలనను నెట్టుకొచ్చారని, ఫలితంగా నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న చిరుద్యోగులంతా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. దేశ చరిత్రలోనే మూడేళ్లలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. అన్ని కులాల వారి సంస్కృతి, సంప్రదాయాలను సమాన రీతిలో గౌరవించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సామాజిక వర్గాల వాటా ఆధారంగా రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలని డిమాండ్ చేశారు. టీ–మాస్ గ్రామ స్థాయిలో ఉండి పేదవాడికి కష్టం వస్తే అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు అందడంలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రశ్నిస్తే కక్షపూరిత ప్రకటనలు, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులు నిర్మిస్తుంటే కమ్యూనిస్టులు, ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం ప్రచారం చేస్తున్నాడని చట్టాలకు వ్యతిరేకంగా ప్రాజెక్టుల పేరుతో భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఇవ్వాల్సిన నష్ట పరిహారం ఇవ్వక ప్రాజెక్టు నిర్వాసితులను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన ఉద్యమ తీరును, ఆత్మ బలిదానాలపై కళా ప్రదర్శన ద్వారా సభికులను గద్దర్ ఆకట్టుకున్నారు. మధ్య మధ్యలో మంటల్లో మాడిపోతిరా... మా బిడ్డల్లారా... మా భూములు మాకేనని... మా నీళ్లు మాకేనని..... మా పాలన మాకేనని.. మంటల్లో మాడిపోతిరా మా బిడ్డల్లారా.. దుక్కులు దున్నిన రైతు చేతికి బేడీలెందుకురో అన్న... మారిందల్లా టోపీలే గానీ.. రూపు మారలేదురో అన్నా..కులాల మతా ల నిర్మూలం వారికి అందుతున్న రాజకీయ ప్రాధాన్యం, అణిచివేత విధానం, రాజ్యాంగ ఫలాలు అందడంలో వివక్షత, ప్రస్తుతం పార్టీలు మారుతున్న ఉన్నత వర్గాల నాయకుల తీరును ఎండగట్టారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ పేద మహిళలను అవమానించిన వారే నేడు బతుకమ్మ పేరిట బయటికి వస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల ద్వారానే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. నల్లగొండ జిల్లాలో మార్పు వస్తే రాష్ట్రం అంతటా వస్తుందన్నారు. జెబి రాజు, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. సభ ప్రారంభానికి ముందు జిల్లా సన్నాహక కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు నారి ఐలయ్య, ఆకునూరి నారాయణ, వైద్యం వెంకటేశ్వర్లు, వైద్యుల సత్యనారాయణ, అబ్రహం, పాలడుగు ప్రభావతి నాగార్జునా, నర్సింహ్మా, నాగార్జునా, దుడుకు లక్ష్మీ నారాయణ, మల్లయ్య, సుభాష్, భిక్షపతి, అనురాధ, కొండ వెంకన్న, మురళీధర్, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి: ప్రజా సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలంటే తక్కువ చూపుచూడొద్దని , రానున్న రోజుల్లో ఆడపిల్లల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ దేవరకొండలో నూతన గిరిజన బాలికల డిగ్రీ కళాశాలను ఇటీవలే మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరకారి నాగమ్మ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ తుమ్మల నీతు, రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ అల్లాహుద్దిన్, వీఆర్ఓలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు వీరకారి రాంకిరణ్, పాల్గొన్నారు.

మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించాలి



కండువాలు కప్పుతున్న చిరుమర్తి లింగయ్య

చిట్యాల: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని పరిహారం చెల్లించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పలువురిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణాలకు రీడిజైనింగ్ చేస్తూ పాలకులు కోట్ల రూపాయల అక్రమాలు పాల్పడుతున్నారని ఆరోపించారు. పాలకులు మాటలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు తప్ప చేసిన అభివృద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు కంచుకోమ్మల శ్రీనువాస్, నాయకులు కంచుకోమ్మల కుమారస్వామి, గుండపల్లి లింగస్వామి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంతటి సత్తయ్యలతో పాలు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నాయకులు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, జడల ఆదిమల్లయ్య, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, బొంతల అంజిరెడ్డి, సాగర్ల గోవర్ధన్, బీమల వీరేశం, మెండె సైదులు, కందాటి రమేష్‌రెడ్డి, బొబ్బల శివ శంకర్‌రెడ్డి, రెముడాల లింగస్వామి పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాల పుట్టినిల్లు భారతదేశం



దత్తాయపల్లిని సందర్శించిన జపాన్ బృందం

తుర్కపల్లి : సంస్కృంతి సంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశమని జపాన్ దేశం ఫికో అధ్యక్షురాలు మసకోసగయ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి పాఠశాలను సందర్శించిన సందర్భంగా జపాన్ బృంద సభ్యులను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు డప్పు చప్పుళ్లు, బోనాలు, బతుకమ్మలతోస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు భారత దేశానికి 22 సార్లువచ్చినట్లు తెలిపారు. ఇక్కడి పేదవిద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో పుట్టిన యోగా వంటి ప్రక్రియలు మనసిక ప్రశాంతతకు ప్రపంచ దేశాలన్నీ ఆచరిస్తున్నాయని అన్నారు. ఇక్కడి వేదాలు,ఉపనిషత్తులు, ఎంతో మంది మహానుభవులు పుట్టిన తపోస్థలి భారతదేశమని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు.అనంతరం జపాన్ బృంద సభ్యులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో సర్పంచ్ ధ్యానబోయిన సరితసత్యనారాయణ, జాపాన్ దేశస్తులు యూకియో పిజయె, సెట్సోకో,నాకనకోరినకో,తకేయో హోండా,కవకిసా,యోకో, కోజీనో పూకయా, జ్యూయిచి కొనిడా,ఎస్ఎంసీ చైర్మెన్ రమేశ్,హెచ్ఎం భవాణి, వెంకటేశగౌడ్,ఎంఈవో క్రిష్ణ, మర్రెడ్డి,విజయలక్ష్మి,వీరేశం,శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, బొందయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేతనే



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

చౌటుప్పల్ : వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేతనేనని రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే వివేకానందగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘాన్ని బుధవారం వారు సందర్శించి వస్త్రాలను పరిశీలించారు. మగ్గం నేసే విధానాన్ని చూశారు. ఈ వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నారాయణపురం జెడ్పీటీసీ శివశంకర్, స్థానిక సర్పంచ్ బొంగు లావణ్య, సంఘం అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు బడుగు లక్ష్మయ్య, గుర్రం నర్సింహ్మా, బడుగు అంజయ్య, గడ్డం యాదగిరి, గోషిక అంజయ్య, నోముల రఘునాద్, గంజి వెంకటేశ్, శ్రీరాములు, ధనుంజయ్య,ప్రభాకర్, గోషిక పురుషోత్తం, రవీందర్ పాల్గొన్నారు.

తెలంగాణను తీర్చి దిద్దడమే లక్ష్యం



మాట్లాడుతున్న మందుల సామేల్

శాలిగౌరారం: తెలంగాణ రాష్ట్రాన్ని ధాన్యభాండాగారంగా తీర్చిదిద్దడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ మహానగరం మినహా రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి లక్ష ఎకరాల చొప్పున రాష్ట్రంలో కోటి ఎకరాల మాగాణి లక్ష్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందన్నారు. అందులో భాగంగానే 'మిషన్ కాకతీయ' పథకంతో ఇప్పటికే రెండు విడతల్లో చెరువుల పూడికతీత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 19వేల చెరువుల్లో పూడికతీసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సమావేశంలో టీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర రైతుసెల్ నాయకులు చామల సుదర్శన్‌రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, బాకి వెంకటయ్య,గిరగాని యాదగిరి, జయప్రకాష్, శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పడంలో సీఎం కేసీఆర్ దిట్ట

- డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం): అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్ట అని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లబొల్లి కబుర్లతో, మాయ మాటలతో కాలం వెళ్లబుచ్చుకుంటున్నట్లు అన్నారు. గోల్కొండ కోటలో ప్రతి జనవరి26, ఆగస్టు 15న జాతీయ జెండాలను ఆవిష్కరించి చేస్తున్న ప్రసంగాల సందర్భంగా ప్రజలకు ఇస్తున్న హామీలను ఏ..ఒక్కటి ఇంత వరకు నేరవేర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఆర్టీసీలో 3950 ఉద్యోగాలను భర్తీ చేసామని ముఖ్యమంత్రి చెబుతుండగా, యజమాన్యం మాత్రం అందుకు భిన్నంగా చెప్పుతుండటమే ఒక ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రంలో ఒక కులానికి, కులానికి మధ్య కుల చిచ్చులు పెడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఎంపీటీసీ దిగోజు నర్సింహాచారి, జెన్నాయికోడె నాగేష్, కట్టకోల హన్మంతు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, యలగందుల మహేష్ పాల్గొన్నారు.

కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:


ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన





ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా ?

నమోదైన వ్యాపారులు : 1,95,411
ఇంకా మారాల్సింది: 5, 639
అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

పహాణీల పరిశీలన



ఆత్మకూర్(ఎస్) : పహాణీలలో తప్పులు, చేర్పులు ఉంటే సరిదిద్దుటకు రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని ఇస్తాళ్లాపురంలో ఆత్మకూర్ వీఆర్ఓ వెంకన్న పహాణీలను ప్రత్యేకంగా పరిశీలించారు. పహాణీలలో నమోదు కాని రైతుల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వెంకన్న, రైతులు గడ్డం ఉపేందర్‌రెడ్డి, కంచర్ల సుధాకర్‌రెడ్డి, మర్రు మంగారెడ్డి, తూడి సారయ్య, పద్మయ్య, కంచర్ల మధుకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పూర్తయిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలి

చివ్వెంల : ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులు, ప్రహరీ నిర్మాణాలు పూర్తయిన చోట బిల్లులు వెంటనే చెల్లించాలని ఎస్ఎంసీల ఫోరం మండల అధ్యక్షుడు గుద్దేటి చిన వెంకన్న అధికారులకు విన్నవించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలకు మంజూరైన నిర్మాణ పనులను ఎస్ఎంసీ చైర్మన్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులు.. పనులు పూర్తి అయ్యి ఐదు నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు ఎంబీలు చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ పాచ్యా, కోడి వీరస్వామి, గన్నేర్ల లక్ష్మి పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



ఆత్మకూర్(ఎస్) : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దాతలు సహకారం అందించడం అభినందనీయమని సర్పంచ్ ఎండీ.ఫాతిమా అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి ప్రాథమిక పాఠశాలలో కిరణ్ ఇంటర్‌నెట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పలకలు ఇవ్వగా ఆమె విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, దాత ముల్కలపల్లి కిరణ్, ఇరుగు మధుకర్, ఎండీ.హుస్సేన్, ఫయాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి



పాఠశాలలో మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బంది

చివ్వెంల : పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని చివ్వెంల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏడో తరగతి విద్యార్థులతో మట్టి విగ్రహాలు తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నయ్య, చంద్రశేఖర్, రాములు, జనార్దన్, నగేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి





విద్యార్థులకు నోటు పుస్తకాలు, మట్టి విగ్రహాలు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత, చైర్‌పర్సన్ ప్రవళిక

సూర్యాపేటటౌన్ : ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎల్ఎస్ స్కూల్‌లో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీచేశారు. అనంతరం గ్రీన్‌క్లబ్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్ ఆధ్వర్యంలో బంకమట్టితో చేసిన విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ, రేవతి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

సూర్యాపేటరూరల్ : విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. బుధవారం మండలంలోని ఇమాంపేట మోడల్‌స్కూల్, గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాల, టేకుమట్ల, పిల్లలమర్రి ప్రభుత్వ పాఠశాలలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్, సీఈఓ వీరయ్య, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, సూర వెంకన్న, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నోట్‌పుస్తకాలు అందిస్తున్న సునీత, ఎంపీపీ జానయ్య

నట్టల నివారణ మాత్రల పంపిణీ



చిన్నారికి మాత్రలు వేస్తున్న వైద్యసిబ్బంది

సూర్యాపేటరూరల్ : మండలంలోని పిల్లలమర్రి జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారంవైద్యశాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. విద్యార్థులలో రక్తహీనతకు కారణం నట్టలు కడుపులో ఉండటమేనని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. అందుకే విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజేంద్రప్రసాద్, అలివేలు, క్రిష్ణప్రియ, ఆశ కార్యకర్తలు స్వర్ణలత, సునీత, అర్చన, వెంకటమ్మ, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి లచ్చిరెడ్డి ఇటీవల మృతిచెందాడు. బుధవారం ఆయన పెద్దకర్మ నిర్వహించగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. లచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు జీడి భిక్షం, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, అబీద్, నకిరేకంటి వెంకన్న, బైరెడ్డి రాంరెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి కోటిరెడ్డి, అక్కిరెడ్డి, ఈశ్వరయ్య, సలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

ఆరె కటిక నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ ఆరెకటిక నూతన కమిటీ, యువజన కమిటీలను బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జమాల్‌పురి పండరీనాథ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కోయల్‌కార్ నాగయ్య, ప్రధాన కార్యదర్శి జమాల్‌పురి రవీందర్, కోశాధికారిగా టెంగిల్‌కార్ శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడిగా కమ్లేకార్ శంకర్‌లాల్, గౌరవ సలహాదారులుగా కాందేకార్ విఠల్‌జీ, ఉపాధ్యక్షుడిగా జమాల్‌పురి సజన్‌లాల్, సహాయకార్యదర్శిగా కోయల్‌కార్ ఈశ్వర్‌జీతోపాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే యువజన పట్టణ అధ్యక్షుడిగా జమాల్‌పురి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా టెంగిల్‌కార్ శేఖర్‌తోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఐక్యకార్యాచరణ కమిటీ కార్యవర్గం

సూర్యాపేట : ఉపాధి హామీ పథకం సిబ్బంది ఐక్యకార్యచరణ కమిటీ సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం పట్టణంలోని గాంధీపార్కులో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కిరణ్‌రెడ్డి, గౌరవ సలహాదారు నాగిరెడ్డి, జేఏసీ కన్వీనర్లు మామిడి శ్రీరాములు, కోకన్వీనర్ మహేష్, సీహెచ్.శేఖర్‌రావు, రాకేష్, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఏకస్వామి, కోశాధికారిగా సుధీర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను సాధించుటకు రాష్ట్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఇంటర్వ్యూ

పేరు : కె.శ్రీనివాసరాజు

అంశం : ఎంఆర్ టీకాలు

హోదా : వైద్యాధికారి



చివ్వెంల : తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడేందుకు ఈ నెల 17 నుంచి వచ్చే నెల 25 వరకు వేస్తున్న ఎంఆర్ టీకాలను తల్లిదండ్రులు బాధ్యతతో తప్పక వేయించాలని వైద్యాధికారి శ్రీనివాస్ రాజ్ అన్నారు. బుధవారం ఆయన సాక్షి ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ప్రశ్న : మండలంలో ఎంతమంది చిన్నారులు మీజిల్స్ రూబెల్లా టీకాకు అర్హులు?

జవాబు : మండలంలో 10 ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల పరిధిలో 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు వయసు గల చిన్నారులు 10,300 మంది ఉన్నారు. టీకాలు వేసేందుకు 80 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

ప్రశ్న : ఎంఆర్ టీకాలు ఎలా వేస్తున్నారు?

జవాబు : రోజుకు ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ గ్రామంలో గుర్తించిన చిన్నారులకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకా (వ్యాక్సిన్) వేస్తున్నాం.

ప్రశ్న : పీహెచ్‌సీలో సిబ్బంది కొరత ఉందా?

జవాబు : పీహెచ్‌సీలో మహిళా డాక్టర్ పోస్టుతోపాటు ఏడుగురు ఏఎన్ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రశ్న : పీహెచ్‌సీలో సరిపడా వ్యాక్సిన్లు ఉన్నాయా?

జవాబు : ప్రస్తుతం పీహెచ్‌సీలో 50 శాతం వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. రెండు రోజుల్లో మిగతా వ్యాక్సిన్లు సరఫరా అవుతాయి.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలోరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళల్లో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer
5) None of these		

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ



10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ8264δ 2) δ2468δ
3) δ2648δ 4) δ2864δ
5) δ2684δ

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V>W\geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి




దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?




కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి




ఓ బొజ్జ గణపయ్య .. మమ్మేల రావయ్యా ..

గణేష్ నవరాత్రోత్సవాల సందడి మొదలైంది. ఈ నెల 25 చవితి ఉండడంతో విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు యువత, ఉత్సవ కమిటీలు వేడుకలకు సిద్ధమవుతున్నారు. దీంతో పల్లె, పట్టణం అనే తేడా లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే సూర్యాపేటలోని విగ్రహాల తయారీ కేంద్రాలు వినాయకుని ప్రతిమలు వివిధ రంగులు, ఆకృతుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే విగ్రహాలు కొనుగోలు చేసిన కొందరు మండపాలకు చేర్చి ప్రతిష్ఠించేందుకు సన్నద్ధమవుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, సూర్యాపేట










విగ్రహాన్ని కొని తీసుకెళ్తున్న యువకులు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు





విక్రయానికి ఉంచిన మండపాల అలంకరణ సామగ్రి



విగ్రహాలను పరిశీలిస్తున్న కొనుగోలుదారులు

హరిత గృహం..

అర్వపల్లి (తుంగతుర్తి) : అర్వపల్లి మండలంలోని పర్సాయపల్లిలో గల ఎస్సీకాలనీకి చెందిన పంది ఉపేందర్ ఇల్లు పైకప్పుఅంతా సిరిమల్లె తీగతో అల్లుకుని కనువిందు చేస్తోంది. వేసవిలో సూర్యాపేటలోని గార్డెన్ నుంచి సిరిమల్లెతీగ తెచ్చి ఇంటి ముందు నాటగా తీగంతా రేకుల ఇంటి పైకప్పునిండా పాకి హరిత గృహాన్ని తలపిస్తోంది. అయితే ఈ తీగ పెరిగి పెద్దది కాగానే అవసరం మేర ఉంచి ఎక్కువైనది కత్తిరించి వేస్తున్నానని ఉపేందర్ పేర్కొన్నారు.



ఇంటి ముందు భాగంలో పందిరి వేసినట్టుగా అల్లుకున్న మల్లెతీగ



ఇంటి పైకప్పు అంతా అల్లుకున్న తీగ

అక్టోబర్ 2 నాటికి 20వేల మరుగుదొడ్లు నిర్మించాలి

- కలెక్టర్ సురేంద్రమోహన్
- 'స్వచ్ఛభారత్ మిషన్'పై ఎంపీపీలు, జెడ్పీటీసీలకు వర్క్‌షాపు



వర్క్‌షాపునకు హాజరైన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అధికారులు

సూర్యాపేట : స్వచ్ఛ సూర్యాపేట సాధనలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ నాటికి 20 వేల మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ సురేంద్రమోహన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులతో 'స్వచ్ఛ భారత్ మిషన్'అమలుపై నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 2,08,381 గ్రామాల్లో 1,40,699 కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నట్లు ఇటీవల నిర్వహించిన స్వచ్ఛభారత్ సర్వేలో వెల్లడైనట్లు తెలిపారు. 2018 అక్టోబర్ 2 నాటికి సూర్యాపేటను బహిరంగ మలవిసర్జన రహిత ఓడీఎఫ్ జిల్లాగా మార్చేందుకు ఇంకా 67,682 కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సూర్యాపేట ప్రాధాన్యం గురించి పవర్‌పాయింట ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బహిరంగ మల విసర్జన వలన కలుగుతున్న ఇబ్బందులు గురించి బహిరంగంగా చర్చించినప్పుడే ప్రజల అలవాట్లలో మార్పు వస్తుందని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఒక గ్రాము మానవ మలములో కోట్లాది వ్యాధికారక క్రిములు ఉంటాయని, పశువులు, కోళ్లు, కుక్కలు, ఈగల ద్వారా ఈ క్రిములు మన ఇళ్లలోకి చేరుతాయన్నారు. కలుషిత నీరు, పారిశుద్ధ్య లోపం వలన 80 శాతం అంటూ వ్యాధులు, జ్వరాలు వస్తున్నాయని అపరిశుభ్రత వలన శిశు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నట్లు చెప్పారు. మరుగుదొడ్డి లేని ఇళ్లకు పిల్లను ఇవ్వం అనే అంశంపై ఆయా కుటుంబాలకు అవగతం కావాలన్నారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఏర్పాటును గ్రామీణ నీరు, పారిశుద్ధ్య కమిటీలను సిద్ధం చేయాలని కోరారు. ప్రతి మరుగుదొడ్డికి ప్రభుత్వం రూ.12వేలు ఇస్తుందని, గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి ఆధ్వర్యంలో ఉండే సంయుక్త ఖాతాకు ముందస్తుగా నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పని ప్రారంభించిన వెంటనే రూ.6వేలు జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి వసతి కల్పించడమే జాతిపితకు మనమిచ్చే ఘననివాళి అన్నారు. ప్రధానమంత్రి మన్‌కీబాత్‌లో సూర్యాపేటకు చోటుదక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ యాదిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి పాల్గొన్నారు.

27న జానపద జాతర

ప్రపంచ జానపద దినోత్సవంలో భాగంగా ఈ నెల 27న సూర్యాపేట పబ్లిక్‌క్లబ్ నందు జానపద జాతరను నిర్వహించిననున్నట్లు కలెక్టర్ సురేంద్రమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో ప్రపంచ జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని భాషా, సంస్కృతిక, పర్యాటకశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.వెంకటేశం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. విగ్రహం నుంచి జానపద కళాకారుల ర్యాలీ జరిపేందుకు జిల్లా జానపద కళాకారుల సంఘం ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6గంటల నుంచి 10 గంటల వరకు జిల్లాలోని వివిధ కళారూపాలు ప్రదర్శనలు ఉంటాయన్నారు. జానపద జాతరలో పాల్గొన్న కళాబృందాలలో ఎంపిక చేసిన ఎనిమిది కళాబృందాలకు భాషా సాంస్కృతిక శాఖచే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రెమ్యునరేషన్ సొమ్ము జమ అవుతాయన్నారు. ఈ ప్రదర్శనలను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలకు, జానపద కళాకారులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఖిలాపై భారత 'పర్యాటక' ప్రతినిధులు

భువనగిరి :

భారత పర్యాటక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 29 రాష్ట్రాలకు చెందిన 29మంది ప్రతినిధులు బుధవారం యాదాద్రి భువనగిరి ఖిలాను సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధి పనులను అధ్యయనంలో చేయడం భాగంగా ఐదురోజుల శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. ఇందులో నాలుగు రోజుల శిక్షణ తరగతుల అనంతరం మిగిలిన ఒక్క రోజు ప్రాజెక్టులో భాగంగా భువనగిరి ఖిలాను సందర్శించారు. ట్రైబల్ మ్యూజియం ట్యూరేటర్, చరిత్రకారుడు దేవనపల్లి సత్యనారాయణ ప్రతినిధులకు ఖిలాపై పలు ప్రదేశాలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో ఉన్న చిన్న పర్యాటక ప్రాంతాన్ని సైతం ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించారని, భువనగిరిలో ఉన్న ఏకశిలపై ఉన్న కోటను మాత్రం వారసత్వ సంపదగా ప్రకటించకపోవడానికి గల పరిస్థితులను పరిశీలించామన్నారు. భువనగిరి ఖిలాతోపాటు యాదాద్రిలో జరుగుతున్న పనులను పరిశీలించినట్లు తెలిపారు.



ఖిలాను సందర్శించి వస్తున్న ప్రతినిధుల బృందం



హుజూర్‌నగర్ : మఠంపల్లి నుంచి హనుమంతులగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై హనుమంతుల గూడెం సమీపంలో కల్వర్టు వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా ఉంది. వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఫొటో పంపినవారు : కె.యువన్‌చారి, హనుమంతులగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

ఆసరా లబ్ధిదారులకు ఇక్కట్లు ...

- పనిచేయని బయోమెట్రిక్
- పింఛన్ల కోసం పోస్టాఫీస్ వద్ద వృద్ధులు, వికలాంగుల పడిగాపులు
- కనీస వసతులు కరువు



పింఛన్ల కోసం లైన్లో నిలబడిన మహిళలు

హుజూర్‌నగర్ :

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పింఛన్లు పొందేందుకు లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోస్టాఫీస్ ప్రాంగణంలో గోడల వెంట గంటల కొద్ది నిలబడుతూ కూర్చునేందుకు బల్లలులేక, తాగేందుకు నీరులేక వృద్ధులు అస్వస్థతకు గురవుతున్నారు. ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వృత్తిదారులకు ఆసరా పింఛన్లను పోస్టాఫీస్‌ల ద్వారా పంపిణీ చేస్తోంది. ప్రతి నెల 5 నుంచి 10 వ తేదీ వరకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. కానీ లబ్ధిదారులకు నిర్ణీత సమయంలో పింఛన్లు పంపిణీ కావడం లేదు. పింఛన్ల పంపిణీలో ఒక్కోసారి బయోమెట్రిక్ మిషన్ పని చేయకపోవడంతో లబ్ధిదారులు గంటల కొద్దీ వరుసలో నిలబడుతున్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో 3,931 మంది ఆసరా లబ్ధిదారులు ఉండగా వారిలో వృద్ధులు 1397, వితంతువులు 1801, వికలాంగులు 540, గీత కార్మికులు 135, చేనేత వృత్తిదారులు 58 మంది ఉన్నారు. వీరందరికీ పట్టణంలోని పోస్టాఫీస్‌లో పింఛన్లు అందజేస్తుండటంతో తీవ్ర రద్దీ ఏర్పడి లబ్ధిదారులు గంటల కొద్దీ వేచి ఉండి అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించడంతోపాటు వార్డులవారీగా నిర్ణీత సమయంలో పింఛన్లు అందజేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ప్రతినెలా ఇబ్బందులు పడుతున్నాం

"పింఛన్ల కోసం పోస్టాఫీస్‌కు వచ్చి గంటల కొద్దీ లైన్లో నిలబడుతూ ప్రతినెలా ఇబ్బందులు పడుతున్నాం. నిలిచేందుకు నీడలేక, తాగేందుకు మంచినీరు దొరక్క అనేక అవస్థలు పడుతున్నాం. వార్డుల వారీగా పింఛన్లు పంపిణీ చేస్తే బాగుంటుంది.

- డి.రాములు, లబ్ధిదారుడు

న్యూస్ బాక్స్

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న యూసుబ్

హుజూర్‌నగర్ : ప్రభుత్వ వైద్యశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.యూసుబ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో నిర్వహించిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేకల శ్రీనివాసరావు, నాయకులు కూరపాటి సత్యంరాజు, జడ శ్రీనివాస్, బాలాజీ, జీవన్, కృష్ణ, మంగమ్మ, సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

'నర్సయ్యగూడాన్ని గ్రామపంచాయతీగా మార్చాలి'

నేరేడుచర్ల : నర్సయ్యగూడెంను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన దిర్శించర్ల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సయ్యగూడెంలో నిర్వహించిన సీపీఐ గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా చేసే క్రమంలోనే 500 జనాభా ఉన్న ఆవాస ప్రాంతాలను కూడా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి ఊదర వెంకన్న అధ్యక్షత వహించగా సీపీఐ మండల కార్యదర్శి రావుల సత్యం, నాయకులు బోళ్ల సత్యం, ఆకుల సతీష్, లక్ష్మీనారాయణ, మన్నెం శ్రీను, రాజమ్మ, చెన్నయ్య, కోటిరెడ్డి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూముల ఆక్రమణను అడ్డుకోవాలి

మఠంపల్లి : తమ భూముల ఆక్రమణలను అడ్డుకోవాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు దళితులు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఠంపల్లి రెవెన్యూ పరిధిలో చాలా ఏళ్ల క్రితం ప్రభుత్వం తమకు భూమి పట్టాలిచ్చిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా రికార్డుల్లో తమ కుటుంబీకుల పేర్లు ఎక్కించలేదన్నారు. అయితే స్థానిక సిమెంట్ పరిశ్రమ వారు తమ భూములను ఆక్రమించుకుంటున్నారని ఈ విషయమై రెవెన్యూ అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు. భూముల ఆక్రమణలను ఆపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏనుమళ్ల గోపయ్య, మామిడి నర్సమ్మ, సైదమ్మ తదితరులున్నారు.



ధర్నా చేస్తున్న దళితులు

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని లక్కవరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన యూనిఫాంలను సర్పంచ్ చామకూరి గురుపాదం బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సీహెచ్ మట్టయ్య, ప్రధానోపాధ్యాయుడు జహూరే ఆలం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



యూనిఫాం పంపిణీ చేస్తున్న సర్పంచ్

రూ.125కే కరెంట్ కనెక్షన్



పందిరి శ్రీనివాస్

గరిడేపల్లి : గ్రామాల్లో అందరికీ విద్యుత్ అందజేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి' యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ కోరారు. బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 125 చెల్లించిన అన్ని వర్గాల ప్రజలకు మీటరు, బల్బు, మీటర్‌బోర్డు, ఎంసీబీ, సర్వీస్ వైరు, గ్రామండ్ ఎర్తింగ్‌పై ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు తమ కుల ధ్రువీకరణ పత్రాలను అందించాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ వారికి ప్రభుత్వం 50 యూనిట్ల సబ్సిడీని అందజేస్తుందని, అదనంగా వాడిన యూనిట్లకు బిల్లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం 24 గంటలు కరెంటు అందిస్తున్నందున రైతులు తమ వ్యవసాయ మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి కెపాసిటర్లను ఏర్పాటుచేసుకోవాలని శ్రీనివాస్ కోరారు.

లోకల్ వాయిస్

బీటీ రోడ్డు వేయాలి




నేరేడుచర్ల : హుజూర్‌నగర్ రోడ్డు నుంచి మిర్యాలగూడ రోడ్డు వరకు ఉన్నబైపాస్ రోడ్డును కేవలం జాన్‌పహాడ్ రోడ్డు వరకు సగ భాగం మాత్రమే బీటీ రోడ్డుగా నిర్మించారు. మిగతా సగభాగం మెటల్ రోడ్డుగాను మార్చి వదిలివేశారు. మిగతా రోడ్డును బీటీగా మార్చి ట్రాఫిక్ కష్టాలు తీర్చాలి.

- వాస్తు కోటేశ్వరరావు

'క్వారీని నిలిపివేయాలి'

మేళ్లచెరువు : చింతలపాలెం మండల పరిధిలోని సిమెంట్ పరిశ్రమకు చెందిన సున్నపురాయి క్వారీని నిలిపివేయాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మోర్తాల వెంకటరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ వారు నిబంధనలకు విరుద్ధంగా 100 నుంచి 150 అడుగుల మేర తోతు క్వారీని తీస్తుండడంతో క్వారీలో నీళ్లు వస్తున్నాయని, దీంతో చుట్టుపక్కల రైతుల పొలాల్లోని బోరు బావులు ఎండిపోతున్నాయన్నారు. గ్రామస్తులు, రైతులు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎం.సైదిరెడ్డి, వెంకటరెడ్డి, అచ్చిరెడ్డి తదితరులున్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



కృష్ణానది వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు


ఎస్‌ఐ జానయ్య

మఠంపల్లి : మండలంలో కృష్ణానది పైనుంచి గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ జానయ్య తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక పోలీస్‌స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బక్రీద్ పండుగకు గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఈనెల 25 నుంచి జరుగనున్న వినాయకచవితి ఉత్సవాల్లో విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టమ్‌లను నిషేధించినందున ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత వాతావరణంలో ధ్వని కాలుష్యం లేకుండా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని వర్గాలవారు సహకరించాలని ఎవరైనా అతిక్రమించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఏఎస్‌ఐ శ్రీనివాస్ నాయక్, హెడ్ కానిస్టేబుల్‌చారి, సిబ్బంది ఉన్నారు.



పాఠశాలలో మురికి గుంట

మేళ్లచెరువు : చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామపంచాయతీ గాంధీనగర్ తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలోని వాటర్ ట్యాంకు నీరు వృథాగా పోతోంది. నీరు నిలుస్తుండడంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారింది.

Zone Guide

మాదిగ జేఏసీ కమిటీ నియామకం

గరిడేపల్లి : మండల మాదిగ జేఏసీ అడహక్ నూతన కమిటీని నియమించినట్లు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొండమీద గోవిందరావు బుధవారం విలేకరులకు తెలిపారు. గరిడేపల్లి మండల అడహక్ కమిటీ అధ్యక్షుడిగా బంగారు నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా నకిరేకంటి యర్రయ్య, ప్రధాన కార్యదర్శి కస్తాల సందీప్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఏపూరి వినోద్‌లను నియమించి ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల : బీజేపీ మండల కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నపల్లి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా జూలూరి అశోక్, ప్రధాన కార్యదర్శిగా అంబటి నాగేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగా వేణుగోపాల్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లూరి రమేష్‌నాయుడు, తాటికొండ కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25న జేవీవీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

నేరేడుచర్ల : ఈ నెల 25న జేవీవీ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు సుంకరి క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఆయన వెంట శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

‘ఉపాధి’ని పారదర్శకంగా నిర్వహించాలి

- సామాజిక తనిఖీలో ఏపీడీ సుదర్శన్‌రావు
- ఫీల్డ్‌అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ

హుజూర్‌నగర్ :

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని ఉపాధి హామీ పథకం ఏపీడీ సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 10వ విడత సామాజిక తనిఖీలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1.06.2016 నుంచి 30.06.2017 వరకు మండలంలోని 9 గ్రామపంచాయతీల పరిధిలో 879 పనులు నిర్వహించినట్లు తెలిపారు. పనుల నిర్వహణకుగాను రూ. 2,20,80,589లు ఖర్చు కాగా రూ. 2,01,49,468లు కూలీలకు రూ.19,31,121లు మెటీరియల్‌కు చెల్లింపులు జరిగాయన్నారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్‌అసిస్టెంట్లు బ్లూ ఫామ్స్ నిర్వహణ సక్రమంగా లేనందున వారిని హెచ్చరిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గొట్టెముక్కల నిర్మల, స్టేట్ రీసోర్స్‌పర్సన్ రాఘవులు, ఏడీ ఆర్‌పీ సైదులు, ఏపీఓ నిర్మల, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


సామాజిక తనిఖీలో పాల్గొన్న ఏపీడీ సుదర్శన్ రావు

ఆలయ ధర్మకర్తలకు సన్మానం


ధర్మకర్తలను సన్మానిస్తున్న శంకరమ్మ

హుజూర్‌నగర్ :

మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహవేణుగోపాలస్వామి దేవాలయ ధర్మకర్తలు నందిగామ నాగమణి, మాడ్గుల కనకయ్య, గువ్వల అయోధ్య, పొదిల నాగరాజులను బుధవారం స్థానికంగా టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ శాలువాలతో సన్మానించారు. ఆలయ చైర్మన్‌గా నందిగామ నాగమణి బరిలో ఉండాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పచ్చిపాల ఉపేందర్, రాయల వెంకటేశ్వర్లు, నాగరాజు, భాస్కర్, చంద్రయ్య, ప్రసాద్, లక్ష్మమ్మ, నర్సింహారావు పాల్గొన్నారు.

ఉద్యోగులు ప్రజాభిమానాన్ని పొందాలి

హుజూర్‌నగర్ : రెవెన్యూ సేవలను ప్రజలకు అందించి ఉద్యోగులు వారి అభిమానాన్ని పొందాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ చంద్రశేఖర్‌ను వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా సేవలందిస్తే ప్రజలు వారిని ఎప్పటికీ మరువలేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కస్తాల ముత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు జడ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది జానీ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన దోమల నివారణ మందులను పిచికారి చేయించారు. దోమల ద్వారా మలేరియా, డెంగీవంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నేరేడుచర్ల : ఈ నెల 22న నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో స్థానిక కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు హెచ్‌ఎం ఎం.రమేష్ బుధవారం తెలిపారు. గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు హరిప్రకాశ్, విష్ణు, రాజేష్, అజయ్, బానుప్రకాశ్, రహీం, వినోద్, పర్వేజ్‌లను పాఠశాల డైరెక్టర్లు అభినందించారు.

‘రోడ్డును బాగుచేయాలి’

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని లక్కవరం బీసీ కాలనీ నుంచి పొలాలకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోనగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాలనీలోని దాదాపు 10 కుటుంబాల చెందిన 50 మంది నివాసం ఉంటున్నారని ఇటీవల వర్షాలకు ఈరహదారి మొత్తం బురదమయమై కనీసం నడవటానికి కూడా వీలు లేకుండా అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.


బురదమయమైన రోడ్డు

ఇంటర్వ్యూ

పేరు : కె. రాజగోపాల్

అంశం : వ్యవసాయం

హోదా : ఏఓ, హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ రూరల్ :

ప్రశ్న : మండలంలో ఎన్ని ఎకరాల్లో వ్యవసాయ విస్తీర్ణం ఉంది?

జవాబు : మండలంలో 22 వేల ఎకరాల్లో వ్యవసాయ విస్తీర్ణం సాగుతోంది.

ప్రశ్న : మండలంలో సాగవుతున్న ప్రధాన పంటలు ఏంటి ?

జవాబు : రైతులు ప్రధానంగా వరి పంట. తర్వాత కొద్దిగా కంది, పెసర, కూరగాయలను సాగు చేస్తున్నారు.

ప్రశ్న : వరి పంటను ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు ?

జవాబు : మండలంలో దాదాపు 95 శాతానికి పైగా దాదాపు 20 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగుచేస్తున్నారు.

ప్రశ్న : ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో నాట్లు వేశారు?

జవాబు : మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 3 వేల 5వందల ఎకరాలలో బోర్లు, బావుల ఆధారంగా వరినాట్లు వేశారు.

ప్రశ్న : వరిపంటకు వచ్చే తెగుళ్ల ఏమిటి ?

జవాబు : వరి పంటలో ప్రధానంగా సుడిదోమ, ఆకుముట్టు పురుగు, అగ్గితెగులు, పాము పొడ తెగుళ్ల వస్తాయి.

ప్రశ్న : ఈ తెగుళ్ల రాకుండా ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి ?

జవాబు : వరిలో తెగుళ్ల నివారణకు ముఖ్యంగా రైతులు మడిలో 2 మీటర్లకు 1అడుగు చొప్పున కాలి బాటలు తీయాలి. అవి తూర్పు పడమర దిశలో ఉండాలి. సకాలంలో నాట్లు వేయాలి. ముదురు నారు వాడకూడదు.

ప్రశ్న :ఎరువులు వాడకంలో ఎలాంటి సూచనలు ఇస్తారు ?

జవాబు : రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను అధికారుల సిఫారసు చేసిన మేరకు వాడాలి. ముఖ్యంగా నత్రజని ఎరువును ఎక్కువగా వాడకూడదు. అధిక మొత్తంలో వాడితే అగ్గితెగులు ఆశిస్తుంది.



కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్ పక్కన జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టు పూర్తిగా మూసుకుపోయింది. వర్షం వస్తే నీళ్లు శ్రీరంగాపురంలోకి వస్తున్నాయి. కల్వర్టును బాగుచేయాలి.

ఫొటో పంపినవారు : ఎస్‌కె. నాగుల్‌మీరా, శ్రీరంగాపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

నిధులు మూలుగుతున్నాయ్!

- నిర్మాణానికి నోచుకోని చిలుకూరు పోలీస్‌స్టేషన్
- ఏడాది క్రితం మంజూరు
- గుంతలకే పరిమితమైన నిర్మాణం

చిలుకూరు : దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించని చందంగా ఉంది చిలుకూరు పోలీస్‌స్టేషన్ నూతన భవన నిర్మాణ తీరు. ఏడాది క్రితం నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ నేటికీ పనులు ప్రారంభించలేదు. పైగా జీఎస్టీ వల్ల పనులు చేయలేక పోతున్నాయని చెప్పడం గమనార్హం. చిలుకూరు పోలీస్‌స్టేషన్‌కు పక్కా భవనం లేక 30 ఏళ్లుగా కమ్యూనిటీ హాల్‌లో నడుస్తోంది. అది కూడా శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే కురిసి ఫైళ్లు సైతం తడుస్తున్నాయి. సిబ్బందికి, అధికారులకు వసతులు లేవు. దీంతో నూతన భవన నిర్మాణానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి ఏడాది క్రితం రూ.75 లక్షలు మంజూరయ్యాయి. ఆరు నెలల తర్వాత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి ఫిల్లర్లకు గుంతలు తీశాడు. అంతే. ఏ కారణం లేకుండానే పనులను ఆపేసి నాలుగు నెలలు దాటింది.

స్థలం కేటాయించి పదహారేళ్లు..

ఇరుకు గదుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఇబ్బందులును దృష్టిలో ఉంచుకొని 2001లో అప్పటి ప్రభుత్వం పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. దీంతోపాటు ఎంపీడీఓ, తహసీల్దార్, వ్యవసాయశాఖ కార్యాలయాల నిర్మాణానికి సైతం స్థలాన్ని కేటాయించింది. అయితే ఆ మూడు కార్యాలయాలు నిర్మాణం పూర్తి చేసుకుని సొంత భవనాల్లో పాలన సాగిస్తున్నాయి. కానీ పోలీస్‌స్టేషన్ నిర్మాణం మాత్రం నేటికి పూర్తికాలేదు. నిర్మాణ పనులపై జాప్యంపై సదరు కాంట్రాకర్‌ను సంప్రదించగా.. జీఎస్టీ వల్ల ధరలు పెరిగాయని అందుకే పనులు నిలిపివేసినట్టు పేర్కొనడం కొసమెరుపు.



గుంతల దశలోనే ఆగిన పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులు

పనులు జరిగేలా చూస్తాం



చిలుకూరు పోలీస్‌స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులు వెంటనే జరిగేలా చూస్తాం. ఈ విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి తక్షణమే పనులు జరిగేలా చేస్తాం.

- రమణారెడ్డి, డీఎస్పీ, కోదాడ

న్యూస్ బాక్స్

ఘనంగా దేవాలయ రెండో వార్షికోత్సవం

చిలుకూరు : మండల పరిధిలోని జానకీనగర్ గ్రామ అభయాంజనేయస్వామి దేవాలయం నిర్మించి రెండేళ్లు అయిన సందర్భంగా దేవాలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో గ్రామానికి చెందిన పలువురు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవుల లారీ పట్టివేత

కోదాడ అర్బన్ : అనుమతులు లేకుండా ఏపీలోని విజయవాడ నుంచి అక్రమంగా ఆవులను తరలిస్తున్న రెండు డీసీఎంలను సీజ్ చేసినట్లు కోదాడ రూరల్ ఎస్ఐ.విజయ్‌ప్రకాశ్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దొరకుంట వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమతులు లేకుండా ఆవులను తరలిస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో డీసీఎంలను సీజ్ చేసినట్లు తెలిపారు.

'డీఈఓను సస్పెండ్ చేయాలి'

మునగాల : మండలంలోని కలకోవ గ్రామంలో పాఠశాలకు అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేసి విరాళంగా అందించిన దాతలను అవమానపరిచే విధంగా జిల్లా విద్యాశాఖాధికారి వ్యవహరించడం సబబు కాదని తక్షణమే ఆమెను సస్పెండ్ చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి శ్రీరాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2004 సంవత్సరంలో గ్రామశివారులో గల 159/5, 159/6సర్వే నంబర్లలో గల 3.16 ఎకరాల భూమిని తన తండ్రి పర్వతాలు పేరే మీద కొనుగోలు చేసి పాఠశాల భవన నిర్మాణం కోసం ఇవ్వడం జరిగిందని, ఆ సమయంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్న మండవ కోటయ్య రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందడంతో కోటయ్య స్మారకార్థం ఆయన పేరును పాఠశాల గోడలపై రాసినట్లు తెలిపారు. డీఈఓ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే పాఠశాలకు ఇచ్చిన భూమిపై న్యాయపోరాటం చేస్తానని శ్రీరాములు హెచ్చరించారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కోదాడఅర్బన్ : స్వచ్ఛభారత్ పథకం కింద అన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోదాడ ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి కోరారు. దొరకుంట గ్రామంలో బుధవారం మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అదేవిధంగా అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురంలో కూడా మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

కోదాడ : నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కోదాడ డీఎస్పీ రమణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 11వ వార్డులో హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లి రోజు సందర్భంగా మొక్కలను నాటాలని కోరారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ వంటిపులి అనిత, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ కాంపాటి పద్మ, ఎస్‌కె. నయీం, ఖాజాగౌడ్, నాయకులు ఉద్దండు, వెలాద్రి, కాంపాటి శ్రీనివాస్, డీఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



మొక్క నాటుతున్న డీఎస్పీ, చైర్‌పర్సన్

మట్టి విగ్రహాల పంపిణీ



విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రమీల

మునగాల : వినాయకచవితి సందర్భంగా మండల కేంద్రంలో వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను బుధవారం ఎంపీపీ నల్లపాటి ప్రమీల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలనే వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో వాసవీ వనిత క్లబ్ అధ్యక్షురాలు తోట రమాదేవి, సభ్యులు వంగవేటి శ్రీలక్ష్మి, కందిబండ సంగీత, పెనుగొండ ఉమ, వాసవీక్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాస్, నిర్వాహకులు పోలిశెట్టి నవీన్‌కుమార్, వంగవేటి వెంకటగురుమూర్తి, కందిబండ మంగేష్, నల్లపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కోదాడ : పాలాభిషేకం చేస్తున్న ఆర్‌ఎంపీలు

కోదాడ : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కోదాడలో ఆర్‌ఎంపీల సంఘం నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి, సత్యంగౌడ్, రమేష్, వీరారెడ్డి, ఖాజామియా, నాగరాజు, శౌరి, అంజిరెడ్డి, రమణ పాల్గొన్నారు.

చిలుకూరు : మండలాల్లో పని చేస్తున్న ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని సీఎం ప్రకటన చేయడంపై చిలుకూరు మండల గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ గౌస్, మండల అధ్యక్షుడు వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్డు నిర్మించాలి



నడిగూడెం : మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. చినుకు పడితే రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. నిత్యం రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలి.

దేవరంగుల వీరన్న, నడిగూడెం

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



నడిగూడెం :వల్లాపురం నుంచి సిరిపురం, నారాయణపురం గ్రామాల మీదుగా నడిగూడెం మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. లోతైన గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

నూకపంగు ఈదయ్య, వల్లాపురం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

పలు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు



అనంతగిరిలో పశువైద్య శిబిరం

కోదాడఅర్బన్: అనంతగిరి మండల కేంద్రంతో పాటు అమీనాబాద్, గోండ్రియాల, కోదాడ మండలంలోని తమ్మర గ్రామాల్లో బుధవారం హైదరాబాద్‌కు చెందిన పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థులు పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ రాజన్న తెలిపారు. కార్యక్రమాల్లో పశువైద్యాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెంటయ్య, కోదాడ ఏడీఏ అనిల్‌కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

ఈ బోర్డు మార్చరూ..



నడిగూడెం: తెలంగాణ రాష్ట్ర ఏర్పడి మూడేళ్లు దాటినా మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా ఉన్న ఎల్-36 ఎత్తిపోతల పథకానికి మాత్రం తెలంగాణ రాష్ట్రం అని పేరు మార్చలేదు. తక్షణమే పేరు మార్చాలని రైతులు కోరుతున్నారు.

Zone Guide

నేడు రైతు సదస్సు

మునగాల: మండల కేంద్రంలో జాతీయ సేవా పథకంలో భాగంగా రాజేంద్రనగర్ పశువైద్యశాల కళాశాలవారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పశువైద్యశాల ఆవరణలో రైతు సదస్సును నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి పశుసంవర్ధక శాఖ జిల్లా సంచాలకులు డి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని రైతులు హాజరై సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

9, 10 తేదీల్లో మానవ వికాస్ వేదిక రాష్ట్ర మహాసభ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ నాయకులు

చిలుకూరు: వచ్చే నెల 9, 10వ తేదీల్లో కోదాడ ఎమ్ఎస్ కళాశాలలో జరిగే మానవ వికాస్ వేదిక తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు బుధవారం చిలుకూరు బాపూజీ శాఖా గ్రంథాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బచ్చలకూరి జార్జి, జిల్లా కమిటి సభ్యులు దొడ్డా వెంకటయ్య, పుట్టపాక అంజయ్య, మండవ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న సామూహిక సెలవు

పలుచోట్ల పోస్టర్లు ఆవిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు

మోతె: సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసన, ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ యూఎస్‌పీసీ నాయకులు బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులందరూ సామూహిక సెలవులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు పల్లె అనిల్‌కుమార్, కార్యదర్శి చిత్తరంజన్, డీటీఎఫ్ అధ్యక్షుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

చిలుకూరు: సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిలుకూరు మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 1 నుంచి సామూహిక సెలవులు, నిరసన దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ కోదాడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బడుగుల సైదుల, సిరంగి ఏడుకొండలు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిలుకూరు: కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నడిగూడెం: సెప్టెంబరు 1వ తేదీన టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రామినేని సతీష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో సీహెచ్.శ్రీను, టి.బాబు, అరుణ, సైదా, గురులింగం, పిచ్చయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్

కోదాడఅర్బన్: రెవెన్యూశాఖ చేపట్టిన రికార్డుల ప్యూరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా బుధవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో కోదాడ తహసీల్దార్ వి.శ్రీదేవి పాల్గొని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నేతకు పలువురి పరామర్శ

మునగాల: టీడీపీ మండల అధ్యక్షుడు నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి తండ్రి నర్రా వీరారెడ్డి (82) మంగళవారం ముకుందాపురం గ్రామంలోని తన నివాసంలో మృతి చెందాడు. బుధవారం గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పలువురు నాయకులు పాల్గొని సంతాపం ప్రకటించి, ఇంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్యయాదవ్, టీడీపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పటేల్ రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు, కాంగ్రెస్, టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కోదాడ: సమాచార హక్కు వికాస సమితి ప్రథమ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పడిశాల రఘు, శ్రీకాంత్, రాంప్రసాద్, నాగరాజు, రాజా, పాండు, ఏసుపాదం, నజీర్, సురేష్, లక్ష్మణ్, దాసు, వెంకటయ్య పాల్గొన్నారు.



నడిగూడెం: పోస్టర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దారు

నడిగూడెం: ఈ నెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సమాచార హక్కు చట్టం వికాస సమితి తొలి రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దారు జె.శ్రీనివాసశర్మ, సమాచార హక్కు చట్టం సమితి మండల అధ్యక్షుడు కంభంపాటి ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏసుబాబు, నాయకులు శివ, శ్రీకాంత్, గోపి, భస్వంత్, సాయి, విజయ్, రమేష్ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మునగాల: ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ల బారినుంచి కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.అనిల్ కుమార్ కోరారు. బుధవారం మండలంలోని నర్సింహులగూడెంలో పలు పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పైర్లకు రసం పీల్చే పురుగు, పిండినల్లి, కాయ తొలుచు పురుగు ఆశించిందని



పత్తిపంటను పరిశీలిస్తున్న ఏఓ

దీని నివారణకు వ్యవసాయ శాఖ సూచించిన క్రిమిసంహారక మందులు పిచికారి చేసి పైర్లను కాపాడుకోవాలని కోరారు.

ఇంటర్వ్యూ



నర్సింహారావు
అంశం: సీపీఎస్ విధానం
సీపీఎస్ మండల అధ్యక్షుడు

నడిగూడెం:

ప్రశ్న: సీపీఎస్ విధానం ఎప్పటి నుంచి అమలవుతోంది?

జవాబు: 2004 సెప్టెంబరు 1 నుంచి నియామకమైన ప్రభుత్వ ఉద్యోగులకు అమలవుతోంది.

ప్రశ్న: సీపీఎస్ విధానం వల్ల లాభమా, నష్టమా?

జవాబు: సీపీఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులకు నష్టమే. చనిపోయినా, పదవీ విరమణ పొందినా అనంతరం ఈ విధానంతో ఎలాంటి పెన్షన్ సౌకర్యం ఉండదు.

ప్రశ్న: రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది సీపీఎస్ ఉద్యోగులున్నారు?

జవాబు: రాష్ట్ర వ్యాప్తంగా 1.19 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులున్నారు. వీరంతా సీపీఎస్ రద్దు కోసం సంఘాలు, శాఖలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొంటున్నారు.

ప్రశ్న: సీపీఎస్ రద్దు కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు?

జవాబు: సీపీఎస్ రద్దు కోసం ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలను చేపట్టాము. సీపీఎస్ ఉద్యోగులకు ఈ విధానం వలన జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాము.

ప్రశ్న: సీపీఎస్ రద్దుపై మీ కార్యాచరణ ఏంటి?

జవాబు: 2014 నుంచి సీపీఎస్ రద్దు కోసం వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టాము. ఈ విధానం రద్దు చేసేంత వరకు ఉద్యమం కొనసాగుతుంది.





ఫొటో పంపిన వారు : నరేష్, తిరుమలగిరి

తిరుమలగిరి : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుంది. అధికారులు స్పందించి పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- రహదారిపైనే వ్యర్థాలు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

తుంగతుర్తి :

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో నీరుగారిపోతుంది. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు, ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట వ్యాపారులు కుళ్లిపోయిన కూరగాయలు, కోడిపెంట, కొబ్బరి బోండాలు, వ్యర్థ పదార్థాలను కుప్పలుగా పోస్తున్నారు. దీంతో పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తీవ్రమైంది. దీనికితోడు ఇటీవల కురిసిన వర్షాలకు పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలు దుర్గంధం వెదజల్లుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా తుంగతుర్తిలో బస్టాండ్ ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా బురదమయంగా మారడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గ్రామంలోని మరికొన్ని చోట్ల వీధులు బురదమయంగా మారి ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది.

పట్టించుకోని సిబ్బంది

మండల కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణను చూడాల్సిన సిబ్బంది రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను పారబోస్తున్నా.. తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో రోజురోజుకు చెత్త పేరుకుపోయి దోమలకు నిలయంగా మారాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మెయిన్ రోడ్డు వెంట పేరుకుపోయిన వ్యర్థాలు



" ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి. మెయిన్ రోడ్డు పైనే వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు, కోడిపెంట, కొబ్బరి బొండాలు, చెత్తచెదారం తీసుకొచ్చి పడేస్తున్నారు. వర్షాలు రావడంతో వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతూ అపరిశుభ్రతకు నిలయంగా మారుతుంది. వెంటనే అధికారులు స్పందించి చెత్తను తొలగించాలి.

– ఒరుగంటి సుభాష్, వ్యాపారి, తుంగతుర్తి

న్యూస్ బాక్స్

పెసరకు మద్దతు ధర పెంచాలి

మద్దిరాల : పెసర పంట వేసిన సమయానికి వర్షాలు కురవక పంట దిగుబడి పూర్తిగా తగ్గిందని, తీరా పండిన పంటను తెంపుతున్న సమయంలో వర్షాలు కురిసి పెసర పంట పూర్తిగా దెబ్బతిన్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుక్కడంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెసర పంటకు కనీస మద్దతు ధర రూ.12 వేలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర పెంచి రైతులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో ముక్కాల వెంకన్న, గోండ్యాల సుధాకర్, పులుగుజ్జ యాకయ్య, సంపత్, నాగయ్య, నాగేష్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

నాగారం : భూసమస్యల పరిష్కారానికే గ్రామల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వీఆర్‌ఓ బాలసైదా అన్నారు. బుధవారం మండల పరిధిలోని వర్ధమానుకోటలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూవివరాల్లో తప్పులు, ఒప్పులు ఉంటే సరిచేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని రైతుల భూవివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు సరిత, రమేష్, రైతులు ఉంగరాల వెంకన్న, మేడే మల్లేష్, రాములు, ఖమ్మంపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

నాగారం : శారీరకంగా, మానసికంగా ఉల్లాసానిచ్చే క్రీడలను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని ఎంఈఓ బి.బాలునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేసి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు ఉపేందర్, రాజు, యాకయ్య, కృష్ణమూర్తి, రాము, హెచ్‌ఎం సుధాకర్‌రావు, పీఎస్ హెచ్‌ఎం రామతార, సీఆర్పీ హరిప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పనిచేసిన వారికే సమాజంలో గుర్తింపు

తుంగతుర్తి : పనిచేసిన వారికి సమాజంలో ఎక్కడ ఉన్న గుర్తింపు లభిస్తుందని సూర్యాపేట డీఎస్పీ సునీతామోహన్ అన్నారు. మంగళవారం రాత్రి తుంగతుర్తి సీఐగా పనిచేసి బదిలీపై వెళుతున్న దండి లక్ష్మణ్ సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ భాధ్యతాయుతంగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైందన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమన్నారు. అనంతరం సీఐను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, మహేష్, బలరాంనాయక్, శ్రీనివాస్, పోలీసుల సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న సీఐని సన్మానిస్తున్న డీఎస్పీ

అనుమతి తీసుకోవాలి

మద్దిరాల : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి నిర్వహించేవారు గురువారం తప్పకుండా పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని ఎస్‌ఐ బలరాంనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విద్రోహ దినంగా పాటించాలి

తుంగతుర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలన్నారు. ఆయన వెంట వెంకన్న, సంతోష్, భాస్కర్, రవీందర్, రాజయ్య, హరికిషన్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కాసర్లపహాడ్ సర్పంచ్ మాదగాని నాగమ్మ చెప్పారు. బుధవారం గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఒకొక్కరికి రెండు జతల చొప్పున దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రామలింగయ్య, మాదగాని మహేష్, హెచ్‌ఎం వస్రాం, చైర్మన్ లింగంపల్లి విజయ్‌కుమార్, భారతి, లొడంగి లింగరాజు, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సతీష్, అమీనాబేగం, శ్రీను పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నాగమ్మ తదితరులు

లోకల్ వాయిస్

అదనపు బస్సు వేయాలి

అర్వపల్లి : బొల్లంపల్లి గ్రామానికి ప్రతి రోజు ఉదయం హన్మకొండ నుంచి వచ్చే బస్సు గ్రామంలోకి వచ్చి వెళ్తుంది. అయితే ఈ బస్సు అక్కడే ప్రయాణికులతో నిండి వస్తుండడంతో గ్రామస్తులకు అందులో స్థలం సరిపోవడం లేదు. బస్సులు రావాలనే ఆటోలను కూడా గ్రామంలోకి రానివ్వడం లేదు. ఉదయం వేళలో మరో బస్సును గ్రామానికి వేయాలి.



– జి.వెంకటాచారి, బొల్లంపల్లి

స్విచ్ సౌకర్యం కల్పించాలి

అర్వపల్లి : మండల కేంద్రంలో వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ స్విచ్ సౌకర్యం లేదు. దీంతో విద్యుత్ ఉన్నంత సేపు రేయింబవళ్లు లైట్లు వెలుగుతున్నాయి. దీంతో వీధి దీపాలు వేసిన కొద్ది రోజులకే కాలిపోతున్నాయి. ప్రభుత్వ సొమ్ము వృథా కాకుండా విద్యుద్దీపాలకు అధికారులు ఆన్‌ఆఫ్ స్విచ్ సౌకర్యం కల్పించాలి.



– ఎం.రాజలింగం, అర్వపల్లి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

మద్దిరాల : 2004 తర్వాతి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కొత్త పెన్షన్ విధానం గాలిలో దీపంలా ఉందని పెన్షనర్ల సంఘం జిల్లా కార్యదర్శి బందు క్రిష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 35 నుంచి 40 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసు ఉన్న ఉద్యోగులకు పెన్షన్ యథావిధిగా ఇవ్వాలన్నారు. సమావేశంలో గిలకత్తుల జీడయ్య, జి.హన్మంతరావు, సాబాది వెంకట్‌రెడ్డి ఉన్నారు.

విజయవంతం చేయాలి

నాగారం : తిరుమలగిరి మండలంలో గురువారం నిర్వహించే ప్రపంచ క్రైస్తవ సమాజ సువార్త సభను విజయవంతం చేయాలని నాగారం కల్వరి బాప్టిస్ట్ చర్చి ప్రసంగికుడు పాస్టర్ నతానియేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సరిపల్లి సూర్యారావు హాజరవుతారని, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

వ్యాధి నివారణకు కృషి చేయాలి

నూతనకల్ : ఎంఆర్ టీకాలు వేయించుకుని తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ కోసం కృషి చేయాలని సీహెచ్‌ఓ శరణ్‌నాయక్ పిల్లల తల్లిదండ్రులను కోరారు. బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి, చిల్పకుంట్ల గ్రామాల్లో పిల్లలకు ఎంఆర్ టీకాలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించి వ్యాధి నుంచి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

అర్వపల్లి : 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని తిమ్మాపురం సర్పంచ్ జీడి వీరస్వామి కోరారు. బుధవారం గ్రామపంచాయతీలో టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రసాద్, కవిత, ఆశ కార్యకర్తలు స్వరూప, సుధ, సైదమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు జీడి రాధ, అరుణ, పరమేశ్వరి పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కృష్ణనాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మానాపురంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. మానాపురంలో సీజనల్ వ్యాధితో బాధపడుతున్న వారి కుటుంబాలను సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, పరిసర ప్రాంతాల్లో దోమలను నివారించేందుకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓలు సముద్రాల సూరి, బొమ్మగాని నర్సయ్య, వైద్య సిబ్బంది సోమయ్య, చారి, యాదగిరి, జానకమ్మ పాల్గొన్నారు.



ముమ్మర ఏర్పాట్లు

అర్వపల్లి : మండలంలో గణేష్ నవరాత్రోత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండలంలో ఈసారి 200కు పైచిలుకు విగ్రహాలను ప్రతిష్టించడానికి నిర్వాహకులు మండపాలు సిద్ధం చేస్తున్నారు. ఈనెల 25న వినాయక చవితి కావడంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం తరపున కలెక్టర్ సురేంద్రమోహన్ అందించిన మట్టి వినాయక విగ్రహాన్ని రామన్నగూడెం బస్‌స్టేజీ సమీపంలో ప్రతిష్టిస్తున్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

• ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి : గత ప్రభుత్వ పాలనలో కుల వృత్తులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, అన్ని కుల వృత్తులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. వెలిశాల మాజీ ఎంపీటీసీ దూపటి రవీందర్, నందపురం కాంగ్రెస్ నాయకుడు సోంమల్లుతో పాటు పలువురు బుధవారం ఆయన సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి, ఎంపీపీ కొమ్మినేని సతీష్, సింగిల్‌విండో చైర్మన్ గుంతకండ్ల అశోక్‌రెడ్డి, ఉప్పలయ్య, శోభన్‌బాబు, భా స్కర్, యాదగిరి, నారాయణరెడ్డి, వెంకన్న, రవీందర్‌రెడ్డి, అంబయ్య, సైదులు, భాస్కర్‌రెడ్డి, అబ్బాస్, కృష్ణ ఉన్నారు.


తిరుమలగిరిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ కార్యక్రమాలను సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు.తహసీల్దార్ ఎల్లేశం, ఎంపీడీఓ హరిప్రసాద్, ఎక్సైజ్ ఎస్ఐ మల్లయ్య పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

అర్వపల్లి : క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ అన్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం జాజిరెడ్డిగూడెంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. తొలిరోజు బాలికలకు పోటీలు జరిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని డివిజన్ స్థాయికి పంపనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలు, దావుల వీరప్రసాద్, హెచ్‌ఎం తబిత, పీడీ సోమయ్య, పీఈటీలు సైదులు, వెంకట్‌రెడ్డి, సైదులు, లలిత, ఉపాధ్యాయులు ఎస్.మల్లారెడ్డి, కె.సోమశేఖర్, కర్నాటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల స్థాయిలో రెండు రోజులు పాటు విద్యార్థులకు నిర్వహించిన క్రీడలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ బోయిని లింగయ్య మాట్లాడుతూ మండల స్థాయిలో రాణించిన క్రీడాకారులను డివిజన్ స్థాయికి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ప్రతిఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పీడీ జోసెఫ్, పీఈటీలు అంబేద్కర్, సుభాషిణి, కవిత, సుభద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడాలి


తయారు చేసిన మట్టి విగ్రహాలతో విద్యార్థులు

నూతనకల్ : మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడాలని తాళ్లసింగారం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులతో వర్క్‌షాప్ నిర్వహించి మట్టి విగ్రహాలను తయారు చేయించారు. పలువురు విద్యార్థులు తమ ప్రతిభకు పదునుపెట్టి రకరకాల ఆకృతుల్లో రేగడి మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి ప్రదర్శించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులంతా మట్టి విగ్రహాలనే ప్రతిష్టించి నిమజ్జనం రోజు పంచభూతాల్లో కలిపేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి : నవరాత్రోత్సవాల సందర్భంగా నిర్వాహకులు మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని ఎంపీపీ దావుల మనీ షావీరప్రసాద్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సురేంద్రమోహన్ చేతుల మీదుగా మట్టి విగ్రహాన్ని అందుకున్నారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించి కాలుష్యాన్ని కాపాడాలన్నారు.

Zone Guide

అడ్మిషన్లు ప్రారంభం

అర్వపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 2017–18 సంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్ తరగతుల అడ్మిషన్లు ప్రారంభమైనట్టు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జెల్లా ప్రసాద్, సహాయ కోఆర్డినేటర్ నిమ్మల లింగయ్యలు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నిర్ణీత ఫీజుతో వచ్చే నెల 4 వరకు, ఆపరాధ రుసుంతో వచ్చేనెల 5 నుంచి 14 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. అడ్మిషన్ పొందాలనుకునేవారు టీసీ, ఆధార్ కార్డు జీరాక్స్, కుల ధ్రువీకరణ పత్రం, రెండు ఫొటోలతో పాటు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాలకు 7382456504 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

మండల కమిటీ ఎన్నిక

మద్దిరాల : మండల కేంద్రంలో బుధవారం విశ్వబ్రాహ్మణ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ పర్వతాచారి విచ్చేసి మండల కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా కట్కోజు నాగరాజు, గౌరవ అధ్యక్షుడిగా పోలోజు సైదాచారి, ఉపాధ్యక్షుడిగా జన్నోజు శ్రీనివాస్, మడ్డూరి లక్ష్మణచారి, తాటిపాముల విక్రమచారి, ప్రధానకార్యదర్శిగా బౌరోజు ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా మడుపు సతీష్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా కనకచారి, కోశాధికారిగా పోతుగంటి వెంకటాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు.

తుంగతుర్తి సీఐగా శ్రీనివాస్



తుంగతుర్తి : తుంగతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పి.శ్రీనివాస్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ లక్ష్మణ్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ సీఐగా పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై తుంగతుర్తి సీఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

ఇంటర్వ్యూ



ఎం.లింగం
అంశం : వినాయక చవితి
ఎస్ఐ



నూతనకల్ :

ప్రశ్న : మండల పరిధిలోని గ్రామాల్లో ఇప్పటి వరకు ఎన్ని విగ్రహాలకు అనుమతులు ఇచ్చారు?

జవాబు : మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో ఇప్పటివరకు 80 మంది విగ్రహాల ఏర్పాటు అనుమతి కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వారికి అనుమతులు ఇచ్చాం.

ప్రశ్న : వినాయకచవితి నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు : అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, కుల, మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరిగే విధంగా చర్యలు తీసకుంటున్నాం.

ప్రశ్న : శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలేమిటి?

జవాబు : రాత్రి సమయంలో మండపాల దగ్గర ఎలాంటి ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా ప్రత్యేకంగా ఒకరికి బాధ్యత అప్పగించే విధంగా ఉత్సవ నిర్వాహక కమిటీ బాధ్యత తీసుకోవాలి. పోలీస్ సిబ్బంది రాత్రి వేళల్లో ప్రతి మండపాన్ని సందర్శించి నిర్వాహకుల సంతకాలు సేకరిస్తారు.

ప్రశ్న : నిమజ్జన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు : నిమజ్జన సమయంలో ఆయా గ్రామాల నిర్వహణ కమిటీలను పిలిపించి నిమజ్జన కార్యక్రమం ఎక్కడ చేస్తున్నారు. అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు పోలీసుల సూచనల మేరకు శోభయాత్ర నిర్వహించి నిమజ్జన పూర్తిచేస్తాం.